

అక్రమంగా తరలిస్తున్న పిల్లలను
రక్షించిన రైల్వే పోలీసులు..

- పది మంది బాల బాలికలకు విముక్తి

నవతెలంగాణ-కాజీపేట

మైనర్ బాల బాలికలను వివిధ పరిశ్రమలలో పని చేయించడానికి అక్రమంగా రైలులో తరలిస్తుండగా పది మంది బాల బాలికలను గుర్తించి పిల్లలను రక్షణ కేంద్రానికి తరలించడం జరిగిందని హన్మకొండ కాజీపేట ఆర్పీఎఫ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సంజీవ రావు, జీఆర్పీ ఇన్స్పెక్టర్ ఎం రామ్మూర్తి తెలిపారు. శనివారం స్థానిక పోలీస్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. శనివారం ఒరిస్సా రాష్ట్రంకు చెందిన నలుగుగురు బాలికలు, ఆరుగురు బాలలను మధ్యవర్తి సహకారంతో సికింద్రాబాద్ నుండి గుంటూరు వెళ్లే గోల్కొండ ఎక్స్ప్రెస్ లో తరలిస్తుండగా సమాచారం మేరకు చైల్డ్ లైన్ ఆర్పీఎఫ్, జీఆర్పీ బందంతో కలిసి వారిని గుర్తించినట్లు తెలిపారు. పది మంది పిల్లలు పద్నాలుగు నుండి 17 సంవత్సరాల లోపు బాల బాలికలు ఉంట్లు తెలిపారు. వీరంతా ఒడిశాకు చెందిన మధ్యదళారీ ఆధ్వర్యంలో తరలిస్తుండగా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి వారిని రక్షణ కేంద్రానికి తరలించినట్లు తెలిపారు. బాలల సంక్షేమ సమితి సభ్యుడు డాక్టర్ పరికి సుధాకర్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్ బ మాట్లాడుతూ పది మంది బాల బాలికలను వేరు వేరు బాలల సంరక్షణ కేంద్రానికి నియమాల ప్రకారం తరలించినట్లు, బాల బాలికలను సోమవారం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు ప్రవేశపెట్టి వారి వివరాల ప్రకారం తల్లీతండ్రులకు అప్పగిస్తామన్నారు. ఏప్రిల్ 4న బచ్పన్ బచావో ఆందోళన్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ లైన్. ఆర్పీఎఫ్, జీఆర్పీ సమన్వయ సమావేశంలో బాలల అక్రమ రవాణాను గురించి తీసుకున్న నిర్ణయం మేరకు ఇటీవల 19న 34మంది బాలల అక్రమ రవాణానును అడ్డుకుకొని 14 మందిపై కేసు నమోదు చేసి సదరు బాలలను వారి తల్లి తండ్రులకు అప్పగించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పీఎఫ్ ఏఎస్ఐ రాంబాబు, జీఆర్పీ ఎస్ఐ పరశురాములు , చైల్డ్ లైన్ టీమ్ మెంబర్లు ఎం శృతి, రవి క్రిష్ణ, బచ్పన్ బచావో ఆందోళన్ సంస్థ రాష్ట్ర కో ఆర్డినేటర్ అందె వెంకటేశ్వర్లు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, బాలల పరిరక్షణ విభాగం బాల రక్షా భవన్ అధికారులు, ఆర్పీఎఫ్, జీఆర్పీ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-చిట్యాల

గ్రామ దేవతల అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఒడితల గ్రామంలో నిర్వహించిన శ్రీ భూలక్ష్మి, మహాలక్ష్మి వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. అనంతరం భూలక్ష్మి నిర్వహణ కమిటీ ఎమ్మెల్యే గండ్రను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గొర్రె సాగర్ వైస్ ఎంపీపీ నిమ్మగడ్డ రాంబాబు, సర్పంచి ఎర్రబెల్లి సాంబలక్ష్మి, నాయకులు మెదరి కష్ణ, మేదరి రంచెందర్ బండారి వైకుంఠం నన్నుట రాజయ్య నాన్నుట శివ, కత్తి సతీష్ వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌తో ఆరోగ్యం
డీఎంహెచ్‌ఓ అప్పయ్య

నవతెలంగాణ-గోవిందరావుపేట

కెసిఆర్ న్యూట్రిషన్ కిట్‌తో గర్భిణీలకు మంచి ఆరోగ్యం లభిస్తుందని డీఎంహెచ్ఓ అప్పయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో ప్రధాన వైద్యులు డాక్టర్ సుకుమార్, డాక్టర్ చంద్రకాంత్ తోపాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండడంతో పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం దవాఖానకు వచ్చిన ఓగర్భిణికి కెసిఆర్ న్యూట్రిషన్ కీట్ అందించారు. ప్రభుత్వం గర్భిణీల కోసం ఎంతో వ్యయం చేసి ఇచ్చిన ఈ కిట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, కిట్ వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు.

లింగ వ్యవస్థను వ్యతిరేకించిన అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వరడు

- జిల్లా వెనుకబడిన తరగతుల అభివద్ధి అధికారి లక్ష్మన్

నవతెలంగాణ - ములుగు



సమాజంలో కుల వ్యవస్థను, వర్ణ భేదాలను,లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది, లింగాయత్ ధర్మ స్థాపకుడు, విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడు అని జిల్లా వెనుకబడిన తరగతుల అభివద్ధి అధికారి ఎస్ లక్ష్మన్ కొనియాడారు. సంక్షేమ భవన్, ములుగు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఆదివారం బసవేశ్వరుడు జయంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మంజుల బిక్షపతి, వెంకటాపూర్ ప్రభుత్వ స్కూల్ హెచ్ఎమ్ పెండ్యాల సలేందర్ పాల్గొని బసవేశ్వరుడు సేవలను కొనినియడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి కార్యాలయ సిబ్బంది, సంక్షేమ భవన కార్యాలయ సిబ్బంది, బిసి వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు సరిత, జీవన్ విజయ్ కుమార్, కె.ఐలయ్య,రేణుక జి.గోపాల్ చారి ,రత్నాకర్ నాలుగవ తరగతుల ఉద్యోగులు, విలేకరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో వాహనాల తనిఖీ


నవతెలంగాణ-గణపురం

మండలంలోని గాంధీనగర్ గ్రామంలో చిట్యాల సిఐ వేణు చందర్, ఎస్సై అభినవ్ ఆధ్వర్యంలో ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. 13 నెంబర్లు లేని వాహనాలు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్. బండి కాగితాలు లేకుండా వాహనాలు నడప వద్దన్నారు. నెంబర్ ప్లేట్లు తప్పకుండా ఉండాలన్నారు.హెల్మెట్ తప్పకుండా ధరించాలన్నారు.

ఒక్క సీసీ 100 మంది పోలీసులతో సమానం

- చిట్యాల సీఐ వేణు చందర్

నవతెలంగాణ-టేకుమట్ల



ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని చిట్యాల సీఐ వేణుచందర్ అన్నారు. మండలంలోని బోర్నపల్లి గ్రామంలో గ్రామ ప్రజల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. కాగా సీసీ కెమెరా ల ప్రారంభ కార్యక్రమానికి చిట్యాల సిఐ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రజలందరూ కలిసికట్టుగా ఉండి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వీటి ఏర్పాటు వలన గ్రామంలో ఎలాంటి అసంఘటిత కార్యక్రమాలు జరగకుండా, దొంగతనాలు, దోపిడీలు జరగకుండా నివారించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై చల్ల రాజు, గ్రామ సర్పంచి సర్వేశం, ఎంపీటీసీ సభ్యులు పెరుమళ్ళ చంద్రకళ మొగిలి, గ్రామ ప్రజలు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

నవతెలంగాణ -టేకుమట్ల

మండల కేంద్రంలో ఆదివారం స్థానిక ఎస్సై చల్ల రాజు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డ్రైవర్ లైసెన్సులు, వాహనానికి సంబంధించిన అన్ని కాగితాలు సక్రమంగా ఉండాలని, లేని వాహనాలకు జరిమానాలు విధించినట్లు ఎస్సై తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వడదెబ్బతో ఒకరు మృతి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన పక్కల.పెద్దరాజమల్లు (62) వడదెబ్బకు గురై చికిత్స పొందుతూ ఆదివారం మతిచెందాడు. పెద్ద రాజమల్లు మూడు రోజుల క్రితం కూలి పనులకు వెళ్లి వడదెబ్బ తగిలి అస్వస్థకు గురయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకువెళ్లారు. మూడురోజులుగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.



వడగండ్ల వానతో రైతులకు కడగండ్లు

- దెబ్బతిన్న పంటలు
- కలెక్టర్లతో సమీక్షించిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మార్చి 17-21వ తేదీలలో కురిసిన వడగండ్ల వర్షాలకు పంటలకు భారీ నష్టం వాటిల్లిన విషయం విదితమే. ఈ క్రమంలో శనివారం అర్ధరాత్రి కురిసిన వడగండ్ల వర్షాలకు భారీ నష్టం జరిగింది. ముఖ్యంగా ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో నిల్వ చేసిన ధాన్యం తడిసిపోవడమే కాకుండా, వరదకు కొట్టుకుపోయింది. రహదారులపై ఆరబోసిన ధాన్యం సైతం కొట్టుకుపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టార్పలిన్‌లు లేకపోవడం, పలు కేంద్రాల్లో వున్నా ఈదురుగాలులతో కొట్టుకుపోయి ధాన్యం తడిసిపోయి రైతులను నిండా ముంచింది. వరి, మొక్కజొన్న, మామిడి, కూరగాయల పంటలు, ఉద్యానపంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం జనగామ జిల్లా కలెక్టర్‌తో రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వడగండ్ల వర్షాలతో జరిగిన నష్టాలను సమీక్షించారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరోమారు వడగండ్ల వర్షాలు రైతులను తీవ్రంగా దెబ్బతీశాయి. శనివారం రాత్రి, ఆదివారం సాయంత్రం సైతం వడగండ్ల వర్షాలు కురియడంతో పంటలకు భారీ నష్టం వాటిల్లింది. జనగామ



జిల్లాలో ఇండ్లపై కప్పులు ఈదురుగాలులకు లేచిపోయి పలు కుటుంబాలు నిరాశ్రయులుగా మారారు. వరి, మొక్కజొన్న, మామిడి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం వరదలో కొట్టుకుపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. హన్మకొండ జిల్లాలోని పరకాల డివిజన్‌లోని పరకాల, నడికూడ, శాయంపేట, ఆత్మకూరు, దామెర మండలాల్లో పంటలు దెబ్బతిన్నాయి. అదేవిధంగా హసన్‌పర్తి, కమలాపూర్, భీమదేవరపల్లి, ధర్మసాగర్, వేలేరు మండలాల్లోనూ వడగండ్ల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. జనగామ జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్, బచ్చన్నపేట, లింగాలఘనపురం, జనగామ మండలాల్లో గాలివాన, వడగండ్ల వర్షాలకు పంటలు నేలవాలాయి. మామిడి తోటల్లో కాయలు మొత్తం ఈదురుగాలులు, వడగండ్ల వర్షాలకు రాలిపోయాయి. శనివారం అర్ధరాత్రి వర్షం కురియడంతో రోడ్లపై ఆరబోసిన వరి ధాన్యం కొట్టుకుపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో ఇప్పగూడెం, సముద్రాల, కోమటిగూడెం, అక్కపల్లిగూడెం తదితర గ్రామాల్లో వడగండ్ల వర్షాలు కురిశాయి. కోతకు వచ్చిన వరి పొలాలు నేలమట్టమయ్యాయి. ప్రభుత్వం సత్వరమే ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

వేలేరులో నిలిచిపోయిన విద్యుత్ సరఫరా

హన్మకొండ జిల్లాలో ఉరుములు, మెరుపులతో వడగండ్ల వర్షాలు కురిశాయి. వేలేరు మండలంలో శనివారం అర్ధరాత్రి కురిసిన వడగండ్ల వర్షాలకు పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. విద్యుత్ స్తంభాలు విరిగాయి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు తడిసిపోయాయి. శనివారం అర్ధరాత్రి నుండి ఆదివారం సాయంత్రం వరకు కూడా విద్యుత్ సరఫరాను అధికారులు పునరుద్ధరించలేకపోయారు. హన్మకొండ జిల్లాలో వేలేరు, ధర్మసాగర్, ఐనవోలు మండలాల్లో సాధారణ వర్షపాతం కంటే అత్యధికంగా వర్షపాతం నమోదైంది. భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్, హసన్‌పర్తి, కాజీపేట, హన్మకొండ, పరకాల, ఆత్మకూరు, శాయంపేట మండలాల్లో సాధారణ వర్షపాతం కంటే అధికంగా వర్షపాతం నమోదైంది. దామెర, నడికూడ మండలాల్లో సాధారణ వర్షపాతం మాత్రమే నమోదైంది. జిల్లాలో సగటున 15.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, ఈ అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది.



వరంగల్ జిల్లాలో తేలికపాటి వర్షాలు

వరంగల్ జిల్లాలో 13 మండలాల్లో వడగండ్ల వర్షాలు కురిశాయి. జిల్లాలో 8.6 మిల్లీమీటర్ల సగు వర్షపాతం నమోదైంది. గీసుగొండ, దుగ్గొండి, నల్లబెల్లి, నర్సంపేట, ఖానాపూర్, చెన్నారావుపేట, సంగెం, నెక్కొండ మండలాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి. వర్ధన్నపేట, రాయపర్తి, ఖిలా వరంగల్ మండలాల్లో వర్షం కురియలేదు. వరంగల్ మండలంలో మోస్తారు వర్షం కురిసింది.

జనగామ జిల్లాలో ఎగిరిపోయిన ఇంటికప్పులు

జనగామ జిల్లాలో శనివారం అర్ధరాత్రి కురిసిన ఈదురుగాలులలకు, వడగండ్ల వర్షాలకు ఇంటి పైకప్పులు ఎగిరిపోవడంతో పేదలు నిరాశ్రయులయ్యారు. జిల్లాలో జనగామ, బచ్చన్నపేట, రఘునాథపల్లి మండలాల్లో మోస్తారు వర్షాలు కురిశాయి. దేవరుప్పుల, నర్మెట్ట, పాలకుర్తి, తరిగొప్పుల, చిల్పూరు, కొడకండ్ల, జఫర్‌గఢ్, లింగాలఘన్‌పూర్, స్టేషన్‌ఘన్‌పూర్ మండలాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి.

తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

- నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేల నష్టపరిహారం ఇవ్వాలి
- సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి

నవతెలంగాణ- హనుమకొండ

యాసంగి ధాన్యం కొనుగోలు చేయడానికి కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించి తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి నష్టపోయిన పంటకు ఎకరానికి 50వేల రూపాయలు ఇవ్వాలని సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండ మండలంలో వర్షానికి తడిసిన ధాన్యాన్ని సందర్శించి రైతులకు మరో ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ..... గత రెండు రోజులుగా అకాల వర్షాల వల్ల వరి, మిర్చి మామిడి తోట, పత్తి, మొక్కజొన్న, కూరగాయల తోటలు తదితర పంటలు నష్టపోయాయని, బాధిత రైతులను



ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే పంట నష్టాల పై సమగ్ర సర్వే చేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కోటి టన్నులు కొనుగోలు చేస్తామని కూడా ప్రకటించిందని అన్నారు. ఎకరాకు రు.40వేలకు పైగా పెట్టుబడి పెట్టి పండించిన పంటలకు కోతల సమయంలో అకాల వర్షాల వల్ల నష్టం. వాటిల్లుతున్నదన్నారు. ధాన్యం మార్కెట్‌కు తెచ్చినప్పటికీ కొనుగోళ్లలో జాప్యం చేయడంతో వర్షాల వల్ల ధాన్యం తడిచిపోతోందన్నారు. తేమ సాకుగా చూపి కొనుగోలు చేయకుండా ఆటంకాలు సృష్టించొద్దని కోరారు. మరో మూడు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెప్తున్నదని, నష్టం వివరాలు సేకరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గత వానాకాలం 90లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పి, 60లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేసి కొనుగోలు కేంద్రాలను ఎత్తివేసారన్నారు. యాసంగిలో కూడా ఇప్పటి వరకు కొనుగోళ్ల ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చిన ధాన్యానికి వర్షం నుండి రక్షణ కల్పించే పరికరాలు రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. తడిచిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాములు మండల కమిటీ సభ్యులు పెండాల రవి, నాయకులు సాంబరాజు రాజేష్ రవి కుమార్ మెసే శ్రీనివాస్ సదయ్య నాగరాజు లతా సరిత భాగ్యలక్ష్మి అనిత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సమాజంలో కుల వ్యవస్థను వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవేశ్వర స్వామి

- జిల్లా ఎస్పీ జె సురేందర్‌రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

సమాజంలో కుల వ్యవస్థను, వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవేశ్వర స్వామి అని జిల్లా ఎస్పీ జె.సురేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మహాత్మా బసవేశ్వర స్వామి జయంతి నేపథ్యంలో పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ... బసవేశ్వర స్వామి సమాజంలో కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది అన్నారు, లింగాయత ధర్మం స్థాపించారని, చిన్న వయసులోనే శైవ పురాణ గాథలను అవగతం చేసుకొని, రాజ్యపాలనలో ప్రధాన భూమిక నిర్వహిస్తూ వచన సాహిత్యంతో ప్రజలందరినీ కులమతాలకతీతంగా ఏకం చేసారన్నారు, బోధనలలోని సమదష్టితో ఎందరినో ఆకర్షించి, వీరశైవ మతానికి పట్టం కట్టిన బసవేశ్వర స్వామి ఖ్యాతి కర్ణాటక ఎల్లలు దాటి తెలుగు రాష్ట్రాలలో వ్యాప్తి చెందడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ వేముల శ్రీనివాస్, భూపాలపల్లి డిఎస్పీ ఏ. రాములు, ఇన్స్పెక్టర్ లు రాజేశ్వర్ రావు, బండ సతీష్, శ్రీకాంత్, భూపాలపల్లి ఎస్ఐ ప్రశాంత్, ఆర్ ఎస్ఐ సురేందర్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జయశంకర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

నవతెలంగాణ- కాటారం

కాటారం గ్రామానికి చెందిన జోడు మధుకర్ సెంట్రిగ్ కులీ పనికి వెళ్లగా అక్కడ ప్రమాదవశాత్తు కరెంటు షాక్‌తో అతని కాలికి తీవ్ర గాయాలయ్యాయి. అతని మీద ఆధారపడి జీవిస్తున్న వృద్ధులైన తల్లిదండ్రులకు ఆర్థిక జీవనం బాధాకరంగా మారింది. విషయం తెలుసుకున్న జయశంకర్ ఫౌండేషన్ ఛైర్మెన్ అయిలి మారుతి, జిల్లా ఇంఛార్జి సంబారాతి పోచన్న, సభ్యులు నాగరాజు, సంపత్, రాకేష్ కలిసి బాధితుడి ఇంటికెళ్లి రూ.3000, 25కేజీల బియ్యం బస్తా, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

హథ్ సే హథ్ విజయవంతం చేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-టేకుమట్ల

ఈనెల 28 నుండి మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టే హాథ్ సే హాథ్ జోడో యాత్రను విజయవంతం చేయాలని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి గండ సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి గండ్ర సత్యనారాయణరావు హాజరై మాట్లాడారు. ఈనెల 8 నుండి వచ్చెనెల 2 వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే హాథ్ సే హాథ్ జోడో యాత్రలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో రాష్ట్రంలో అధికారం చేపట్టే దిశగా కార్యకర్తలు కలిసి పని చేయాలన్నారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, మండల్ నాయకులు దొడ్డి కిష్టయ్య,దాసరపు సదానందం, మోతె రాజమౌళి,నాంపల్లి వీరేశం, జంగా మధుకర్, బోండ్ల మహేష్,పెరుమండ్ల రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలను పరామర్శించిన జీఎస్ఆర్

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన పోరెడ్డి జయమ్మ, మంతెనపురి సారమ్మ ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందారు. బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు ఆదివారం పరామర్శించారు. గణపురం గ్రామ కమిటీ ప్రెసిడెంట్ ఓరుగంటి కష్ణ, నాయకులు యండి చోటేమియా, మామిల్ల మల్లిఖార్జున్, దూడపాక దుర్గయ్య, గంధం ఒదాకర్, పోశాల మహేష్, జోడు ప్రదీప్ తదితరులు ఉన్నారు.

సరిహద్దు సైనికుడికి అంతిమ వీడ్కోలు

- జాతీయ జెండా కప్పి గౌరవవించిన 53వ బెటాలియన్ ఇన్‌స్పెక్టర్
- సైనిక లాంచనాలతో కాల్పులతో గౌరవ వందనం

నవతెలంగాణ-వాజేడు

జై జవాన్ అంటూ నినదిస్తూ అశేష జన వాహిని మధ్య మహేందర్ కుమార్ అంతిమయాత్ర ఘనంగా సాగింది. వాజేడు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు యువకులు, పోలీసు బలగాల మధ్య శ్రీరాంనగర్ గ్రామం నుండి చెరుకూరు మీదుగా గొల్లగూడెం వరకు అంతిమయాత్ర సాగింది. అంతిమయాత్రకు ఐటీబీపీ 53వ బెటాలియన్ ఇన్స్పెక్టర్ సునీల్ పన్వార్ తన భద్రత బృందంతో వచ్చి మహేందర్ పార్థివదేహంపై జాతీయ జెండాను కప్పి గౌరవ వందనం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల కొరకు ఐటిబిపి 53వ బెటాలియన్ తరపున నగదు అందజేశారు. మహేందర్ కు రావాలసిన ప్రొవిడెంట్ త్వరగా అందేల చేసామని హామీ ఇచ్చారు. అనం తరం అంతిమ యాత్రలో పాల్గొని సైనిక లాంచనాలతో తుపాకీలతో గాల్లోకి 8 రౌండ్ల కాల్పులు జరిపి గౌరవ వందనం చేశారు. వాజేడు మండలం శ్రీరాంనగర్ గ్రామానికి చెందిన తాటి మహేందర్ కుమార్(32) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చిత్తూరు ఐటీబీపీ 53వ బెటాలియన్ క్యాంప్ చెందిన మహేందర్, విధి నిర్వహణలో భాగంగా ఛత్తీస్‌ఘడ్‌లోపి సోన్‌పూర్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. సెలవులపై ఇంటికి వచ్చిన ఆయన ప్రమాదవాశాత్తు విద్యుద్ఘాతంతో మృతి చెందాడు. మృతుడు మహేందర్‌కు భార్య ప్రసన్న,3నెలల బాబు, తండ్రి నారాయణ, తల్లి జయలక్ష్మి ఉన్నారు. ఏజెన్సీ మండలం లోని ఆదివాసీ గ్రామ నిరు పేద ఆదివాసీ కుటుంబంలో జన్మించిన మహేందర్ ఇంటర్ పూర్తి చేసి ఉద్యోగం పొందాడు. తన ఉద్యోగంతో పేద కుటుంబానికి ఆసరాగా నిలిచాడు. తమ కుమారుడు



ఆకస్మాతుగా చనిపోవడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-చిట్యాల

టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బానోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మధువంశీకృష్ణ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఈటెల గతంలో దళితుల భూములు ఆక్రమించి పలు అక్రమాలకు పాల్పడడంతో బీఆర్ఎస్ నుంచి కెసిఆర్ తొలగిస్తే బీజే2పీ పంచన చేరి ఆస్తులు కాపాడుకొని ప్రజలను మోసం చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. బిజెపి బీహార్ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలనను వ్యతిరేకిస్తూ రాష్ట్రంలో నూతన శకాన్ని తీసుకువస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రేవంత్‌రెడ్డిపై కక్షపూరిత కేసులు పెట్టినప్పటికీ ప్రజా సంక్షేమం కోసం వెన్నుదన్నుగా నిలబడి ప్రజల ఆదరణ పొందుతున్నాడన్నారు. అలాంటి నాయకుడి పట్ల దిగజారి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. మునుగోడు ఎన్నికల్లో రూ.25 కోట్లు కాంగ్రెస్‌కు కేసీఆర్ ఇచ్చారని, ఎమ్మెల్యే ఈటల అబద్ధాలు మాట్లాడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ -2 దొబ్బెట అనిల్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అల్లకొండ కుమార్, యువజన నాయకులు సర్వ శరత్, నరేష్, వినయ్, రాజేష్, సాయి కష్ణ, రాకేష్, బద్రి, రాజు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ జీవో విడుదల చేయాలి

- బిజేపీ జిల్లా అధ్యక్షులు కన్నం యుగదీశ్వర్

నవతెలంగాణ-భూపాలపల్లి

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేస్తూ జీవో విడుదల చేయాలని, వారికి అండగా నిలుస్తామని.. న్యాయమైన డిమాండ్లకు సాధనకు ఉద్యమిస్తామని బిజేపీ జిల్లా అధ్యక్షులు కన్నం యుగదీశ్వర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషన్ కాలం ఈ నెల 11 నాటికి పూర్తి అయినప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి ఉత్తర్వులు వెలువడలేదన్నారు. తెలంగాణ పంచాయతీ సెక్రటరీస్ ఫెడరేషన్ పిలుపు మేరకు సమ్మె నోటిస్ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన ప్రతి అభివద్ధి కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో అమలు చేస్తూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దడంలో ప్రతి కార్యదర్శి ఎంతో క్రియాశీలకంగా పని చేసారని గుర్తు చేశారు. గ్రామాలకు రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో అవార్డులు రావడములో పంచాయతీ కార్యదర్శులు ముఖ్య భూమిక పోషించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నాలుగు సంవత్సరాల గడువు పూర్తి అయినప్పటికీ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ సంబంధించిన ఎటువంటి ఉత్తర్వులు వెలువడనందున 13-4-2023న సమ్మె నోటీసులు ఇస్తూ 15 రోజుల ముందు నోటీసును రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్‌కు, రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపాల్ సెక్రెటరీకు సమ్మె నోటీసును అందించడం జరిగిందన్నారు. ఈ నెల 28 నుండి నిరవధిక సమ్మెకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు .ఇందులో భాగంగా జిల్లా లోని ఎంపిడివోలకు, జిల్లా పంచాయతీ అధికారి, అడిషనల్ కలెక్టర్‌కు సమ్మె నోటీసులను అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రస్తుతం పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను అందరిని జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోట్ చేస్తూ పనిచేసిన కాలాన్ని సర్వీస్‌లో భాగంగా పరిగణించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్‌ని నిర్ధారించి ప్రకటించాలని మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్లు కల్పించాలని 317 జీవో వల్ల నష్టపోయిన పంచాయితీ కార్యదర్శులకు న్యాయం చేయాలని, గడిచిన నాలుగు సంవత్సరాల కాలాన్ని సర్వీసు కాలంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు బీజేపీ జిల్లా కమిటీ పూర్తి మద్దతు తెలియజేస్తుందన్నారు. ఇప్పటికైనా లేని పక్షంలో ఎంతటి ఉద్యమానికైనా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి ఉనుకొండ రామకష్ణ ,రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి బట్టు రవి, గీస సంపత్, దాసరపు రమేష్, పొన్న శ్రీనివాస్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



అకాల వర్ష బీభత్సానికి దెబ్బతిన్న పంటలు

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు రైతన్నలకు కన్నీళ్లు మిగులిస్తున్నాయి. ములుగు జిల్లాలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి, భారీగా వీచిన గాలులకు ములుగు జిల్లాలోని జాకారం, అబ్బాపూర్, మల్లంపల్లి గ్రామాలతో పాటు జిల్లాలో వేలాది ఎకరాల మొక్కజొన్న పంట మేర నేల కొరిగి పంట నష్టం జరిగింది. జాకారం గ్రామానికి చెందిన ముదం వేణు, శ్రీనులకు చెందిన 3 ఎకరాల మొక్కజొన్నమల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రైతులు పోతనవేన సాంబయ్యకు చెందిన రెండున్నర ఎకరాలు, మంద బిక్షపతి రెండున్నర ఎకరాలు, పోతనవేన ఐలు కొంరూ రెండెకరాలు, కూచిన వేన పోషాలు రెండెకరాలు, కానుగంటి సతీష్ రెండెకరాలు మంద దేవయ్య రెండెకరాలు, నూనెటి రాజు 4 ఎకరాలు ఇలా వివిధ రైతుల మొక్కజొన్న పంట అకాల వర్షానికి దెబ్బ తిన్నాయి. దీంతో రైతులు విలవిలాడుతున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

ఎలకతుర్తి : ఆరుగాలం శ్రమించి కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో వాన దెబ్బకు అన్నదాత నష్టపోయాడు. మండలంలో 24750 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అందులో 9 ఎకరాలు పత్తి పంట వేశారు. 12 వేల ఎకరాల్లో వరి పంటలు వేశారు. 2 వేల ఎకరాల మామిడి, మొక్కజొన్న, కూరగాయలు, ఇతర పంటలు వేశారు. శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పంటలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. కోసిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనడ కనబడడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సర్వే చేసి అన్నదాతను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

నడికూడ: మండలంలోని పలు గ్రామాలలో శనివారం కురిసిన వడగళ్ల వానతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. రామకష్ణాపూర్, సర్వాపూర్ ,కౌకొండ, నర్సక్క పల్లి పులిగిల్ల ,చౌటుపర్తి, రాయపర్తి ,చర్లపల్లి నార్లపూర్, తదితర గ్రామాలలో మొక్కజొన్న, వరి పంటలు నేలకొరిగాయి. నెలరోజులలో కోతకు వచ్చే పంటలు దెబ్బ తినడంతో దిక్కుతోచని పరిస్థితిలో రైతులు ఉన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి వడగండ్ల వాన తో నష్టపోతున్నామని నిరాశకు గురవుతున్నారు. గత ఏడాది వర్షాలతో మిర్చి, మొక్కజొన్న కూరగాయల పంటలు తదితర పంట దెబ్బతింటే, ఇదే సంవత్సరం గత నెల, ఈ నెలలో తీవ్రవాడగండ్ల వానతో పంట నష్టపోయమని రైతులు భోగి లక్ష్మయ్య, భోగి ఓదెలు, భోగి పవన్, మీనుగు రాజేందర్, భోగి కొమురయ్య, భోగి రాములు, భోగి వెంకన్న, దేవరాజు, తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



విరిగిన విద్యుత్ స్థంబాలు, తడిసిన ధాన్యం

నవతెలంగాణ-వేలేరు

శనివారం అర్ధరాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షానికి మండల కేంద్రం వేలేరుతో పాటు వివిధ గ్రామాలలో విద్యుత్ స్థంబాలు విరిగిపడ్డాయి. కళ్లాల్లో ధాన్యం తడిసిపోయింది. బస్తాలకొద్దీ ధాన్యం కొట్టుకు పోయిన పరిస్థితి ఉంది. శనివారం అర్ధరాత్రి నుండి ఆదివారం సాయంత్రం 6 గంటలవరకు కూడా విద్యుత్ సరఫరా లేక కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. తేమశాతం మంచిగా ఉండడానికి కల్లాల వద్ద ధాన్యం ఆరపెట్టడంతో కొట్టుకుపోయిన దాన్యాన్ని ఏరడానికి అవస్థలు రైతు కుటుంబాలు అవస్థలు పడ్డారు. కళ్లాల్లో, బండల మీద ఆరబెటన ధాన్యం తడవడంతోపాటు కొంత దాన్యం కొట్టుకుపోయింది. దీంతో ఒక్కో రైతు రెండు మూడు బస్తాల ధాన్యం నష్టపోయినట్లు పేర్కొంటున్నారు.

ఇబ్బంది పడుతున్నాం

రైతు దంపతులు భుక్యా రాముహౌనిక, మాటుబండతండా

కొట్టుకుపోయిన పోయినధాన్యం వల్ల రెండు మూడు బస్తాలు నష్టపోయాం. అట్టి దాన్యాన్ని ఏరుతున్నాం.

విద్యుత్ సరఫరా పనులు చేస్తున్నాం

భుక్యా లతతో పాటు ఆమె కుమారుడు

ఏఈ, డిఈల ఆదేశం మేరకు మండల కేంద్రం వేలేరులో సిబ్బంది కొత్తపోల్సు నాటి విద్యుత్ సరఫరా పునరుద్ధరిం చడానికి పనులు చేస్తున్నాం.

- లైన్ ఇన్స్పెక్టర్ మహేందర్

పంట నష్టం సర్వే

శాయంపేట : మండల పరిధిలోని గ్రామాలలో శనివారం రాత్రి కురిసిన అకాల ఈదురు గాలులతో పడిన భారీ వర్షానికి మొక్కజొన్న పంటలు నేలవాలగా, వరి పంటలు దెబ్బతిన్నాయి. కంకులు వేసి మరో పది రోజుల్లో చేతికి అందివస్తుందనుకున్న మొక్కజొన్న పంటలు పూర్తిగా నేల వాడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి పంటలకు కూడా పూర్తిగా నష్టం వాటిల్లింది. 1220 మంది రైతులకు చెందిన వరి పంట 1248 ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ అధికారులు గుర్తించారు. మక్కజొన్న 2018 మంది రైతులకు చెందిన 1922 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



రైతాంగాన్ని ఆదుకోవాలి : గండ్ర సత్తన్న

నవతెలంగాణ - శాయంపేట

మండలంలో శనివారం రాత్రి కురిసిన అకాల ఈదురుగాలులతో కూడిన వర్షానికి మొక్కజొన్న, అరటి, పుచ్చ, మామిడి తోటలు పూర్తిగా దెబ్బతిని రైతులు నష్టపోయారని, అధికారులతో సర్వే చేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల పరిహారం చెల్లించి ఆదుకోవాలని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు. మండల పరిధిలో అకాల వర్షంతో నష్టపోయిన పంటలను ఆదివారం కాంగ్రెస్ మండల నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. గతంలో కూడా అకాల వర్షాలతో పంటలు నష్టపోగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఎందుకు ఇప్పించలేదని ప్రశ్నించారు. నర్సంపేట ప్రాంతంలో పంట నష్టపరిహారం జరగడంతో సీఎం కేసీఆర్ సుడిగాలి పర్యటన చేశారే తప్ప, భూపాలపల్లి నియోజకవర్గ రైతులకు ఇప్పటివరకు పరిహారం అందించిన పాపాన పోలేదని మండిపడ్డారు. భూపాలపల్లి నియోజకవర్గంలో పంట నష్టపోయిన ప్రదేశాలను వ్యవసాయ, రెవిన్యూ, హార్టికల్చర్ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి సర్వే చేపట్టి, సర్వే నివేదిక ఆధారంగా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మార్కెట్ ద్వారా మొక్కజొన్నకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు చిందం రవి, చింతల రవిపాల్, ఎండి రఫీ, నిమ్మల రమేష్, మారేపల్లి రాజు, ప్రపంచ రెడ్డి, బిక్షపతి, సదానందం, కానుగుల నాగరాజు, రమేష్, విజయపాలెరెడ్డి, కట్టయ్య, రాజు పాల్గొన్నారు.



ఫ్లెక్సీ సెంటర్‌ను సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ ప్రారంభం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రం లోని బస్టాండ్ సమీపంలో ప్రవీణ్ ఫ్లెక్స్ సెంటర్‌ను సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ ఎంపీటీసీ కడారి రాజుతో కలిసి ఆదివారం ప్రారంభించారు.ఏ శుభకార్యానికైనా ఫ్లెక్సీలు అచ్చు వేయించాలంటే ఇటు హుజురాబాద్, అటు హన్మకొండకు గాని వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని ఆయన అన్నారు. ఇప్పుడు ఎల్కతుర్తి లో ఫ్లెక్సీ సెంటర్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని అన్నారు. ఫ్లెక్సీ సెంటర్ ఏర్పాటు చేసిన నవీన్‌ను అభినందించారు. అనంతరం ప్రముఖులను నవీన్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి, రాష్ట్ర నాయకులు గోళ్లే మహేందర్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ఏసిపి ప్రారంభం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద పోలీసుల ఆధ్వర్యంలో, చేపట్టిన చలివేంద్రాన్ని కాజీపేట ఏసిపి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వేసవికాలంలో ప్రయాణికులకు చల్లని నీరు అందించేందుకు లక్ష్యంగా పోలీసులు చలివేంద్రాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. ప్రతిరోజు ప్రయాణికులకు, మంచినీరు అందించాలని ఆయన తెలిపారు. అక్కడే ఉన్న ఆటో డ్రైవర్‌లు సైతం చల్లటి నీరును అందించాలని సూచించారు. ఆయన వెంట సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై జక్కుల పరమేష్, సిబ్బంది కుమారస్వామి, సురేందర్ ,బక్కయ్య, తదితరులు ఉన్నారు.

ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ - శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి వ్యక్తిగత సహాయకులు తునికుల ప్రవీణ్ పటేల్ తండ్రి శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. ఆదివారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పరకాల యం సి మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసిలు మేకల శ్రీనివాస్, అజ్మీర ఉమా రఘుసింగ్, గడిపే విజయ విజయ్ కుమార్, గొట్టిముక్కుల స్వాతి విష్ణువర్ధన్ రెడ్డి, వావిలాల వేణుగోపాలప్రసాద్, సోషల్ మీడియా కన్వీనర్ మామిడి అశోక్, గ్రామ శాఖ అధ్యక్షులు బూర పైడి, నాయకులు సావుల కిష్టయ్య, ఆకుల లక్ష్మణ్ సందర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ప్లినరి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

నవతెలంగాణ - ఐనవోలు

మండల కేంద్రంలోని డీసీసీబీ చైర్మన్ రవీందర్రావు నివాసంలో 25 వ తేదీన వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్ర లోని లక్ష్మి గార్డెన్స్ లో నిర్వహించబోయే బీఆర్ఎస్ నియోజక వర్గ ప్లీనరీ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం ఆదివారం బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవిందర్ రావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ నేతకు నాగుర్ల పరామర్శ

నవతెలంగాణ - నడికూడ

గీసుకొండ మండలం ధర్మారం గ్రామానికి చెందిన ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ బీసీ సంఘం అధ్యక్షుడు నాయిని భరత్ నాయనమ్మ నాయిని నర్సమ్మ ఇటీవల పరమపదించింది. తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు నరసమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో నాయకులు గుర్రం రఘు, సందేలా సునీల్, సురేందర్, శ్రీనివాస్, జెండా రాజేష్, మోర్తాల చందర్ రావు, కొలబోయిన ప్రభాకర్, కష్ణ, పరశు రాములు, సుధాకర్, బాబురావు, మండల సదానందం, లకిడే రామారావు తోపాటు తదితరులు పాల్గొన్నారు.





గట్టు మల్లికార్జున స్వామి ఆలయంలో అపశృతి

దర్శనానికి వచ్చిన భక్తులపై తేనేటీగల దాడి

నవతెలంగాణ-వేలేరు

గట్టు మల్లన్న ఆలయానికి వచ్చిన భక్త జనాన్ని ఆలయ ప్రాంగణంలో గల తేనెటీగలు దాడి చేసిన దుర్ఘటన ఆదివారం చోటుచేసుకుంది. దండివారం మల్లన్న ఆలయాన్ని సందర్శించి స్వామి ఆశీస్సులు పొందేందుకు వచ్చిన భక్త జనానికి చేదు అనుభవం ఎదురయింది. మొక్కులు సమర్పించేందుకు వచ్చిన అభాగ్యులను తేనెటీగలు దాడి చేసి వెనక్కి పంపాయి. దైవదర్శనానికి వచ్చిన భక్తులపై ఒకే కుటుంబానికి చెందిన దాదాపు పదిమందిని తేనెటీగల కుట్టడం చర్చకు దారితీస్తోంది. ఏదేమైనా స్థానికుల అప్రమత్తతతో ప్రథమ చికిత్స అనంతరం తదుపరి చికిత్స కోసం ఎంజీఎం తరలించారు.



మిత్రుల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చిట్యాల

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందిన మతిని కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్నితోటి మిత్రులు అందించి మానవత్వం చాటుకున్నారు. మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన గాజే రమేష్ రెండు నెలల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మరణించాడు. మతుడి కుటుంబానికి చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004-2005 పదవ తరగతి స్నేహితులు రూ.20 వేల ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు బొచ్చు రాజు, గాజే నరేష్, తౌటం రాజు బుర్ర వెంకటేష్, మైదం మహేష్, చింతల రాజేందర్, బండారి తిరుపతి, గంపల రమేష్, పర్లపల్లి బిక్షపతి,పడిదల స్వామి రావు, కట్ల వెంకటేష్, పూదారి రాజేందర్ మిత్ర బందం పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన గురుకుల్ సెట్

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆదివారం గురుకుల సెట్ 2023 కి నిర్వహించారు 400 మంది విద్యార్థిని విద్యార్థులు అప్లై చేసుకోగా 374 మంది హాజరైనట్లు ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు.

మహిళలు రాజకీయాల్లో రాణించాలి

సామాజిక న్యాయ వేదిక ములుగు మండల మహిళ కార్యదర్శి ధనలక్ష్మి

నవతెలంగాణ- ములుగు



మహిళలు రాజకీయాల్లో రాణించాలని సామాజిక న్యాయవేదిక ములుగు మండల కార్యదర్శి ఓడ్డాల ధనలక్ష్మి పిలుపునిచ్చారు. ములుగు మండలం రామయ్యాపల్లి గ్రామంలో మహిళల సమావేశంలో ఒడ్డాల ధన లక్ష్మి మాట్లాడారు. రాష్ట్రం లో 50 శాతం పైగా మహిళా జనాభా ఉన్నప్పటికీ సామాజిక ఆర్థిక రాజకీయాలలో మహిళలకు జనాభా దామాషా ప్రకారం ప్రాధాన్యతలు లేకపోవడం బాధాకరం అన్నారు. గ్రామ జిల్లా రాష్ట్ర స్థాయిలలో మహిళలకు పార్టీపద వులు నామినేటెడ్ పదవులు లేవన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే మహిలాభి వద్ధికి కషిచేస్తామని మాయమాటలు చెబుతున్నారన్నారు. గలిచిన తర్వాత మొఖం చాటేస్తున్నారన్నారు. ములుగు నియోజక వర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా శుభ అశుభ కార్యాల్లో పాల్గొంటూ ఫోటోలకు ఫోజులు ఇస్తూ ప్రజలకు భ్రమలు కల్పించడం బాధాకరమని అన్నారు. మహిళా గ్రూపులకు రుణాలు మంజూరు చేసి కుటీర పరిశ్రమల అభివృద్ధి కి తోడ్పాటు అందించాలన్నాఠ. మహిళా ఫెడరేషన్ ఏర్పాటు చేసి ప్రతికుతుంబానికి చేయూత నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొంకూరి పారిజాతం, పొన్నవెని మల్లక్క, ఒద్దాల పూలక్క, మండల కేత, రాజం రజిత, బత్తుల సమ్మక్క, బోంకూరి సమ్మక్క, మండల లక్ష్మి, అడ్డాల రమ, మస్కోరి సమ్మక్క , ఒద్దాల మళ్లక్క తదితరులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న ఎస్ఐ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



విద్యార్థి భవిష్యత్తుకు ఎస్సై శ్రీధర్ బాసటగా నిలిచి మానవ త్వాన్ని చాటుకున్నారు. వివరాల ఇలా ఉన్నాయి. ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా 5వ తరగతిలో ప్రవేశానికై ట్రైబల్, మైనార్టీ, బీసీ, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకులాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న గురు కుల్ సెట్ పరీక్షకు టేకుమట్ల మండలంలోని వెంకట్రావుపల్లి (బి) గ్రామానికి చెందిన వాసాల హర్షవర్ధన్ అనే విద్యార్థి మొగుళ్ల పల్లి మండలం కోరికిశాల గ్రామంలోని మోడల్ స్కూల్ సెంటర్ లో పరీక్ష రాయాల్సి ఉండగా ఆ విద్యార్థి అక్కడకు వెళ్లకుండా మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే సెంటర్ కు వెళ్లడం జరిగింది. దీంతో ఆ విద్యార్థి పరీక్ష రాయాల్సిన సెంటర్ ఇది కాదని తెలవడంతో పరీక్ష రాయాల్సిన సమయం కేవలం పది నిమిషాలే ఉన్నందున తల్లిదండ్రులు ఆందోళన చెందారు. ఈ విషయాన్ని పరీక్ష సెంటర్ వద్ద డ్యూటీలో ఉన్న స్థానిక ఎస్ఐ జాడీ శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లగా మానవత్వంతో స్పందించిన ఎస్ఐ తానే పోలీస్ వాహనంలో సమయానికి ఆ విద్యార్థిని సెంటర్ వద్దకు తీసుకెళ్లి పరీక్షకు హాజరయ్యేలా చర్యలు తీసుకున్నారు. మానవత్వా నికి మారుపేరుగా నిలిచి ఆ విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసిన ఎస్ఐ జాడీ శ్రీధర్‌కు తల్లిదండ్రులు, స్థానికులు కతజ్ఞతాభినందనలు తెలిపారు. ప్రజల కోసమే పోలీసులున్నారని పోలీస్ ఉన్నతాధికారుల సూచన మేరకు ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని అమలు చేయడంలో ముందుంటామని ఎస్సై శ్రీధర్ తెలిపారు.

ఏవిఎస్ ఫంక్షన్ హాల్‌లో చల్ల బలగం ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ - కాటారం



మానవ సంబంధాలను చాటి చెప్పిన బలగం సినిమాను కాటారం మండలోని బయ్యారం గ్రామపంచాయతీ పరిధి ఏవీఎస్ ఏసీ ఫంక్షన్ హాల్‌లో గంగారం గ్రామానికి కీర్తిశేషులు చల్ల సమ్మక్క పాపయ్య కుటుంబ సభ్యులు వీక్షించారు. ఈ సినిమాను చూడడానికి వివిధ ప్రాంతాలు, ఇతర రాష్ట్రాలలో స్థిరపడ్డ చల్లా కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ఆదివారం తరలివచ్చారు. ఈ సందర్భంగా రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి, మాజీ ఐఎన్టీయూసీ నాయకుడు చల్లా జక్కిరెడ్డి, పలిమెల ఎంపీడీఓ చల్లా ప్రకాష్ రెడ్డి, హైదరాబాదులో సిరబడ్డ బిల్డర్ బండం వెంకటరెడ్డి మాట్లాడుతూ కుటుంబాలు ఆప్యాయత, ప్రేమానురాగాలు కరువైన నేటి రోజుల్లో బలగం సినిమా మానవ సంబంధాల్ని చాటి చెప్పిందని అన్నారు. మానవ సంబంధాలు నానాటికి దూరమవుతున్న తరుణంలో బలగం సినిమా ఆ విలువల్ని మళ్ళీ గుర్తు చేసిందన్నారు. ఒక ఇంట్లో పుట్టాక అన్నా- చెల్లి, అన్నా తమ్ముడు ప్రేమలో ఎలా ఉండాలో ఒకరికొకరు తోడుగా ఎలా ఉండాలో చూపించిన ఈ సినిమాను చూసి ఆనందించారు. ఇంట్లో అన్నా చెల్లెలు అన్నదమ్ములు కలిసి ఉండకపోతే అమ్మ నాన్నలు ఎంత బాధ పడతారు ఈ సినిమాను చూసి తెలుసుకోవచ్చు అన్నారు. విందు భోజనాల అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, ఉమ్మడి కుటుంబలతో ఫొటోలు దిగి ఆనందంగా గడిపారు.



దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ - శాయంపేట

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర, శివ మార్కండేయ ఆలయ సముదాయాలలో ఆదివారం దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ముందుగా ఆలయ అర్చకులు మార్త రాజకుమార్, చిందం కరుణాకర్, రంగు యాదగిరి, తాటి రమేష్ ఆధ్వర్యంలో గణపతి పూజ, అంకురార్పణ కార్యక్రమాలను వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. ఈ వేడుకలకు హైకోర్టు రిటైర్డ్ జడ్జి, లోకాయుక్త జస్టిస్ సి వీ రాములు పాల్గొనగా పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ విశిష్టతను తెలియజేశారు. అనంతరం దేవుని చెరువును సందర్శించి పరిశీలించారు. ఆయకట్టు విస్తీర్ణాన్ని అడిగి తెలుసుకున్నారు. సమీపంలోని గుట్టను పరిశీలించి పర్యాటక ప్రాంతంగా ఏర్పాటు చేయడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్య ప్రకాష్, అఖిలభారత పద్మశాలి మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు బాసాని పద్మ, ప్రసన్నాంజనేయులు, గ్రామస్తులు కొమరయ్య, బాల్నే తిలక్ బాబు, పాల్గొన్నారు.

సీసీ కెమెరాలపై అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని పలుగుల గ్రామంలోలో ఆదివారం సాయంత్రం కాళేశ్వరం ఎస్ఐ లక్ష్మణరావు ఆధ్వర్యంలో సీసీ కెమెరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు తో నేర నియంత్రణ జరుగుతుందని అన్నారు. ఒక సీసీ కెమెరా 100 మందితో సమానం అన్నారు. ప్రజలందరూ సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఎస్ఐ పిలుపు మేరకు పలువురు విరాళాలు ప్రకటించారు. ఆయన వెంట సిబ్బంది, పలువురు ఉన్నారు.



సమ్మె నిర్వీర్యానికి యాజమాన్యం కుట్ర

నవతెలంగాణ-మహదేవపూర్

విద్యుత్ సంస్థలో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా ఈనెల 25 నుండి జరిగే సమ్మెను నిర్వీర్యం చేయాలని యాజమాన్యం కుట్ర చేయడం దుర్మార్గమైన చర్య అని తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ ఎస్‌పిడిసియల్ కంపనీ కార్యనిర్వహన అధ్యక్షులు నాగుల తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం వారు విలేకర్లతో మాట్లాడారు. హెచ్82 యూనియన్ ప్రధాన కార్యదర్శి అల్లావుల రాము, ఎన్పీడీసీఎల్ కంపనీ కార్య నిర్వహణ అధ్యక్షులు నాగుల తిరుపతిరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గడ్డం ప్రభాకర్, జిల్లా సెక్రటరీ రాజేంద్రప్రసాద్, ధనుష్, తదితర నాయకులను కౌన్సెలింగ్ పేరుతో సుబేదారి పోలీస్ స్టేషన్ కు తరలించి బై నుండోవర్ కేసులుపెట్టి సమ్మెను నీరుకార్చేలా చేయడం దుర్మార్గమన్నారు. ఈ నెల25 నుండి జరిగే సమ్మెను నిర్భంధంతో ఆపలేరన్నారు. జూనియర్ లైన్ మెన్స్ ఆన్‌మెన్ గ్యాంగ్ కార్మికులు, ఆర్టిజన్ ఉద్యోగులు ట్రాన్స్‌కో, జెన్కో కార్మికులు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.



బంగారు తెలంగాణ కాదు అప్పుల తెలంగాణ సీఎం కేసీఆర్ చేసిండు

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బంగారు తెలంగాణ కాదు అప్పుల తెలంగాణగా సీఎం కేసీఆర్ మార్చాడని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో ఆదివారం కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలను తప్పుదోవ పట్టించడం కోసం, ప్రజా సమస్యలు బయటకు రాకుండా ఉండటానికి బిజెపి, బీఆర్ఎస్ ఆడుతున్న నాటకంలో భాగమే ఎమ్మెల్యే ఈటెల వ్యాఖ్యలు అన్నారు. కాంగ్రెస్ పార్టీ, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిపై బురదజల్లే విధంగా ఈటెల రాజేంద్ర చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రజల పార్టీ అని, ప్రజలు ఇచ్చిన విరాళాలతోనే కాంగ్రెస్ పార్టీ నడుస్తుందన్నారు. కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్ లోకి వెళ్లిన కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేయడానికి సిగ్గుండాలన్నారు. ప్రగతిశీల భావవాజాలమని చెప్పుకున్న ఈటెల రాజేందర్ బిజెపికి వెళ్లడం చెప్పిన దానికి, చేసే దానికి పొంతన లేదు అని తేలిపోయిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రిగా ముఖ్య భూమిక పోషించిన ఈటెల బిఆర్ఎస్ దోపిడీలో ఈటెల కూడా వాటాదారుడే అని అన్నారు. బిఆర్ఎస్ దోపిడీ చేస్తుందని ఆరోపణలు చేస్తున్న ఈటెల రాజేందర్ చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి తగిన సాక్ష్యధారాలు ఎందుకు ఇవ్వటం లేదన్నారు. తెలంగాణ ప్రజల దష్టిని మళ్లించడానికి రాజకీయంగా బతకడం కోసం బిజెపి, బిఆర్ఎస్ ఆడుతున్న నాటకం అన్నారు. అర్ధరాత్రి బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ ను అరెస్టు చేయడం, కార్యకర్తలు హడావిడి చేయడం, రాత్రంతా కోర్టులో చర్చ పెట్టడం, బెయిల్ ఇవ్వడం పెద్ద హంగామా చేసి మీడియాలో చూపించడం ప్రజా సమస్యలు బయటకు రాకుండా ప్రజల దష్టిని మళ్లించడంలో భాగమేనని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన ప్రధాని మోడీ ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతూ ఉద్యోగాలను కొల్లగొడుతున్నాడు. రాష్ట్రంలో వరి కోతల కోసి పది రోజులవుతున్న కొనే దిక్కు లేకపోవడం విచారకరం అకాల వర్షాలతో నష్టపోయిన పంటకు, తడిసిన ధాన్యానికి ప్రభుత్వం పరిహారం చెల్లించాలన్నారు. ఈదురు గాలులకు నష్టపోయిన మొక్కజొన్న పంటకు అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పంట నష్టం అంచనా వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బిఆర్ఎస్ దోపిడీ చేసిన సొమ్మును కక్కిస్తాం అన్నారు. వచ్చే ఎన్నికల్లో పూర్తి మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. కా ంగ్రెస్ నాయకుల మధ్య విభేదాలు ఉన్నాయని, కొన్ని పార్టీల ఆధీనంలో ఉన్న మీడియా సంస్థలు చేస్తున్న అసత్య ప్రచారం అన్నారు. టీఎస్పీఎస్సీ జాబ్ క్యాలెండర్ ప్రతి సంవత్సరం ప్రకటిస్తాం పారదర్శకంగా ఉద్యోగాల భర్తీ చేయడంతోపాటు నిరుద్యోగ భతి ఇస్తాం అన్నారు. వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడిలో సగం పెట్టుబడిని కలిపి గిట్టుబాటు ధరగా నిర్ణయించి పంట కొనుగోలు చేస్తామన్నారు. రూ.5 లక్షలు ఆర్థిక సాయం చేస్తామన్నారు. ఆమ్ ఆద్మీ బీమా యోజన పథకం పునరుద్ధరణ చేస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలో రాగానే ఇంట్లో ఉన్న ఇద్దరికీ ఫించన్ పంపిణీ చేస్తాం అన్నారు. ఇందిరమ్మ రాజ్యంతోనే తెలంగాణ అభివద్ధి సాధ్యం అన్నారు. సమావేశంలో డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్, ,మీ మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, ఎస్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, కొత్త కురుమ శివకుమార్, సత్యం తదితరులు పాల్గొన్నారు



కాంగ్రెస్ పార్టీ పై బురద చల్లుతున్న ఈటల

కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు

బీఆర్ఎస్ పాలనపై పోరాటం చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై బిజెపి నేత, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ బురద చల్లుతున్నారని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ఆరోపించారు. ఆదివారం ములుగు మండలం లోని కాశిందేవి పేటలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సీతక్క మాట్లాడుతూ శనివారం రేవంత్ రెడ్డి ఈటెల రాజేందర్ పై విసిరిన సవాలును స్వీకరించకుండా భాగ్యలక్ష్మి దేవాలయం రాకుండా కాంగ్రెస్ పై బురుద జల్లుతున్నారని, మునుగోడు ఉప ఎన్నికల్లో రేవంత్ రెడ్డి 25 తీసుకున్నట్లు ఈటెల రాజేందర్ చేసిన ఆరోపణలు అవాస్తవమని బీఆర్ఎస్ నుండి బిజెపి లకు రాజేందర్ పోయిన బుద్ధి మారలేదన్నారు. తెలంగాణ సమాజం కోసం కొట్లాడే రేవంత్ రెడ్డి పై బురదజల్లడం మంచిది కాదని హితవు పలికారు. రేవంత్ రెడ్డి ఇదివరకే కేసీఆర్‌తో రాజకీయపరమైన యుద్ధాన్ని కొనసాగించేటప్పుడు ఈటల ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఇదే ఈటల రాజేందర్ అప్పుడు కేసీఆర్ వంచన ఉండేవాడని గుర్తు చేశారు. నువ్వు చేరిన పార్టీలో నీ గుర్తింపు కోసం, కుర్చీ కోసం కక్కుర్తిపడి కేసీఆర్ పై పోరాడుతున్న రేవంత్ రెడ్డి పై అబద్ధపు ప్రచారం చేస్తున్న ఈటెలకు ప్రజలే బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల పక్షాన కెసిఆర్ పాలన పై బిజెపి ప్రభుత్వం పై తమ పోరాటాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నియోజక వర్గ కోఆర్డినేటర్ గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్,సహకార సంఘం వైస్ చైర్మన్ మర్రి రాజు,ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, జిల్లా నాయకులు చింత నిప్పుల భిక్ష పతి పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో రాయచూర్ జిల్లాలో మస్కి నియోజకవర్గంలో తురవిహళ గ్రామంలో బసవేశ్వరుడు జయంతి సందర్భంగా ఆదివారం సీతక్క ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం విరుపపురం గ్రామ పంచాయితీ పరిధిలోని మలదగుట్ట గ్రామం లో కార్యకర్తల తో సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆర్ బసన్ గౌడ్‌ని భారీ మెజార్టీ తో గెలిపించాలని అక్కడి కార్యకర్తలు కలిసి ప్రచారం నిర్వహించారు.

ఈటల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-ఎల్కతుర్తి


కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తున్న ఈటెల రాజేందర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ, ఎల్కతుర్తి మండల పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి వద్ద, కరీంనగర్ వరంగల్ రాష్ట్ర రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. రేవంత్ రెడ్డికి, క్షమాపణ చెప్పక పోతే, ఈటల రాజేందర్ రాష్ట్రంలో ఎక్కడ తిరిగితే అక్కడ నిన్ను యువజన కాంగ్రెస్ తరపున అడ్డుకుంటామని హెచ్చరించారు. మండల అధ్యక్షులు సుకినే సంతాజి , గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్, సీనియర్ నాయకులు శనిగరపు వెంకటేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పిన్నింటి సుష్మా రెడ్డి, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మండ సుమన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హింగే శ్రీకాంత్, మండల యూత్ నాయకులు అంబాల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.


పాదయాత్ర విజయవంతం చేయాలి: కాంగ్రెస్

నవతెలంగాణ - ఐనవోలు

మండలం కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ హత్ సే హత్ జోడో యాత్ర ఇన్‌చార్జ్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భాను ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్ ఐనవోలు మండల ముఖ్య నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సీఎల్పీ లీడర్ మల్లు బట్టి విక్రమార్క పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి మార్నేని వెంకటేశ్వర్ రావు, కాంటెస్టెడ్ అభ్యర్థి పోలేపెల్లి బుచ్చి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కుస చిరంజీవి రెడ్డి, మండల అధికార ప్రతినిధి కొత్తూరి సునీల్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గ్యాదరి భాస్కర్, మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ రహీం పాషా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.







పోచమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం కేంద్రంలోని పోచమ్మ గుడి దేవాలయం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బి పోరెడ్డి మల్లారెడ్డి ఆదివారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సాదం విజయ మనోహర్, ఎంపిటిసి కేమిడీ బిక్షపతి, నేలపోల ఎంపిటిసి గుగ్గిల నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు రాజిరెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు యుత్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్‌లోన్లు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మున్సిపల్ పరిధిలో 2020-21 సంవత్సరంలో ఎంపిక చేసిన ఎస్సీ కార్పొరేషన్ అభ్యర్థులు లబ్దిదారులకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్‌లోన్లు విడుదల చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్‌రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లబ్దిదారులకు రుణాలు మంజూరి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తుందని దుయ్యబట్టారు. ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం నిరాశ కలిగిస్తుందనారు. దళిత బంధు పేరుతో ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఎంపికైన లబ్దిదారులకు అన్యాయం చేస్తూ కాలయాపన చేస్తుందన్నారు.తక్షణమే ప్రభుత్వం రుణాలు మంజూరు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని మంగళపల్లి హుస్సేన్ కోరారు.

జనగామ సంఘం అధ్యక్షులుగా ముత్తినేని వెంకట రమణ

నవతెలంగాణ-బచ్చన్నపేట

జనగామ జిల్లా పెరిక సంఘం అధ్యక్షులుగా ముత్తినేని వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జనగామ పట్టణంలోని ఓంసాయి గార్డెన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన రాష్ట్ర అధ్యక్షులు మద్దాలింగయ్య ఆధ్వర్యంలో ఈ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా వీరం రాము, అసోసియేట్ అధ్యక్షులుగా దొంగరి సోమయ్య ప్రధాన కార్యదర్శిగా దొంగరి మహేందర్,కార్యనిర్వహణ కార్యదర్శిగా సందెల బాల సిద్దులు, ఆర్థిక కార్యదర్శి సుంకరి దిలీప్, ఉపాధ్యక్షులుగా వీరం కృష్ణ, ఈర్ల శివరాములు,పేరం శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోదొంగరి మనోహర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వలిశెట్టి సత్యనారాయణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, చుంచు ఉషన్న, కీత విజయకుమార్, వీరం రామ్ మార్కెట్ కమిటీ చైర్మన్, జనగామ జిల్లా నుండి పెరిక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం : బండి పుల్లయ్య

నవతెలంగాణ-పాలకుర్తి



తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో ఆదరణ తగ్గలేదని, పూర్వ వైభవం తీసుకు రావడానికే ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని చేపట్టామని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో టిడిపి మండల అధ్యక్షుడు గజ్జలి (ల్యాబ్) వెంకన్న ఆధ్వర్యంలో ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని టిడిపి రాష్ట్ర నాయకులు గట్టు ప్రసాద్ బాబుతో కలిసి బండి పుల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు వరంగల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు కరపత్రం రూపంలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటు అన్ని గ్రామాల్లో ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. ఈసమావేశంలో పెద్దవంగర మండల అధ్యక్షులు బయన బికపతి, మండల నాయకులు గణపురం ఎల్లయ్య, పాశం యకయ్య, పసులాధి ఉపేందర్, గుగులోతు రమేష్, యాకాంబరం, గ్రామ పార్టీ అధ్యక్షులు కడుదుల యాకయ్య, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి రద్దు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం రాత్రి జిల్లాలో కురిసిన వడగళ్ల వర్షానికి జరిగిన నష్టాన్ని అంచనా వేయడంలో జిల్లా యంత్రాంగం ఉంటున్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్‌కు రావద్దని ఆయన కోరారు.

నెల్లుట్ల ఉపాధ్యాయ మిత్ర మండలి సన్మానం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని నెల్లుట్ల ఉపాధ్యాయ మిత్ర మండలి ఆధ్వర్యంలో నెల్లుట్ల గ్రామ సర్పంచ్ చిట్ల స్వరూపారాణి-భూపాల్ రెడ్డి రాష్ట్రపతి చేతుల మీదుగా ఇంటింటికి నీరు సరఫరాలో జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదిముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకుని స్వగ్రామం విచ్చేసిన సందర్భంగా ఆదివారం సర్పంచి దంపతులను ఘనంగా సన్మానించారు. నెల్లుట్ల కీర్తిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలిపినందుకు సంతోషిస్తు శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,యాదయ్య,భాస్కర్,సత్యనారాయణ రవిశంకర్, ఆంజనేయులు, చంద్రయ్య, రామచంద్రం, బాలనర్సయ్య, ఉపేందర్, హరిశంకర్, వజ్రయ్య తదితరులు పాల్గొన్నారు.

గౌరవ వేతన సాధన సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

ఈ నెల 25న హనుమకొండలో జరిగే రేషన్ డీలర్ల గౌరవ వేతన సాధన సభను విజయవంతం చేయాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బానోతు చత్రు నాయక్ పిలుపు నిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీలర్ల సంక్షేమ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కమ్మగాని రమేష్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు బొగ్గరపు వెంకటేశ్వర్లు తో కలిసి ఆయన మాట్లాడుతూ ఏండ్ల తరబడిగా డీలర్లుగా పనిచేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నప్పటికీ ప్రభుత్వం రేషన్ డీలర్లను నేటికీ గుర్తించకపోవడం శోచనీయమన్నారు. ఉచిత బియ్యం పంపిణీ వ్యవస్థనుండి కమిషన్లు లేక కుటుంబాలను పోషించుకోవడం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. డీలర్ల ప్రధాన సమస్యలను పరిష్కరించకుండా దాటవేసే ధోరణిని ప్రభుత్వం అవలంభిస్తుందని అన్నారు. గౌరవ వేతన సమస్యతోపాటు డీలర్ల సమస్యలను పరిష్కరించకుండా జూన్ నుండి నిరవేదిక సమ్మెకు వెళతామని స్పష్టం చేశారు. రాష్ట్ర డీలర్ల జేపీసీ పిలుపులో భాగంగా హనుమకొండలో ఈనెల 25న నిర్వహించే గౌరవ వేతన సాధన సభకు డీలర్లు కుటుంబ సభ్యులతో తరలి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ సోమేశ్వర్, మండల ఉపాధ్యక్షురాలు గుగ్గిళ్ళ రేణుక రామస్వామి, ప్రధాన కార్యదర్శి కొడిశాల శోభారాణి బాబు, చెన్నూరు ఆంజనేయులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం ఎస్టీ డిమాండ్‌తో ఏకీభవిస్తాం

ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

నవతెలంగాణ-మట్టేవాడ



వడ్డెర సంఘ న్యాయమైన ప్రధాన డిమాండ్లతో తాను కూడా ఏకీభవిస్తున్నానని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం శంభునిపేటలోని ఆర్ఆర్ ఫంక్షన్‌లో జరిగిన వరంగల్ జిల్లా వడ్డెర ఎస్టీ సాధన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వడ్డెర సంఘంచేస్తున్న డిమాండ్లు న్యాయమైనవని, తాను కూడా వడ్డెర సంఘం వైపు నిలబడి పోరాడతానన్నారు. విద్యలో భాగంగా గురుకుల పాఠశాలలో వడ్డెర విద్యార్థులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కొరారని తప్పకుండా ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.కమ్యూనిటీ హాల్ నిమిత్తం ప్రభుత్వం ద్వారా తక్షణమే 10లక్షల రూపాయలు కేటాయిస్తామని,లేబర్ కార్డు సైతం నియోజకవర్గంలో తానే వ్యక్తిగతంగా ఖర్చు చేసి సెంటర్ ఏర్పాటు చేసి కార్డులు అందిస్తామన్నారు.డబల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో వడ్డెర కులస్తులకు ప్రాధాన్యత కలిపించాలని కొరారని ఇప్పటికి నియోజకవర్గంలో 2వేల ఇండ్లు పూర్తి అయ్యాయని ఇండ్ల కేటాయింపులో ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.వడ్డెర కులస్తులు ప్రధాన అంశమైన బిసి నుండి ఎస్టీలో చేర్చాలనే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి అమలు దిశగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలుమల్లు,కార్యదర్శి ఎత్తర గణేష్,వైస్ చెర్మన్,వంటపురి శ్రీనివాస్, ఉప్పలయ్య, బిక్షం, నారాయణ చెన్నయ్య, ఉమ, టౌన్ అధ్యక్షులు మల్లయ్య,ఓర్సు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఈదురు గాలులతో అన్నదాతకు దడ

నష్టం చేస్తున్న అకాల వర్షాలు - ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలో శనివారం సాయంత్రం వీచిన ఈదురు గాలులతో అన్నదాతకు దడ పుడుతుంది. ఈదురు గాలులకు, అకాల వర్షాలు తోడు కావడం రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. బలంగా వీచిన ఈదురు గాలులకు మండలంలో సుమారు 200 ఎకరాల్లో వరి పంట నేలమట్టం కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. చేతి కందిన పంట ఈదురు గాలులకు నేలమట్టం కావడం, వరి ధాన్యమంతా రాలిపోవడంతో పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదని అన్నదాతలు మొరపెట్టుకుంటున్నారు.

చెడగొట్టు వానతో ఎలాంటి ఉపయోగం లేదని రైతులు వాపోయారు. ఈదురు గాలులకు మామిడి కాయలు రాలిపోవడంతో మామిడి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కుప్పలు కుప్పలుగా ఉండటం, ధాన్యాన్ని ఆరబెట్టిన రైతులకు అకాల వర్షాలు ఆగం చేయడం తలనొప్పిగా మారింది. ధాన్యాన్ని ఆరబెట్టిన రైతులు అకాల వర్షాలకు మళ్ళీ రాశులు పోయడం అన్నదాతలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈదురు గాలులతోపాటు అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు ఆదివారం ప్రభుత్వాన్ని కోరారు.

పంట నష్టాన్ని పరిశీలించిన కలెక్టర్





నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

వడగళ్లవర్షానికి జరిగిన పంటలనష్టాలను జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆదివారం అధికారుల బృందంతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. శనివారం సాయంత్రం ప్రశాంతంగా ఉన్న వాతావరణం ఒక్క సారిగా అతలాకుతలం చేసింది. చిరు జల్లులతో మొదలైన వర్షం వడగళ్లను కురిపించింది. దీంతో చేతికొచ్చిన వరి తదితర పంటలకు అనుకోని నష్టం వాటిల్లింది. నోట్లోకొచ్చే ధాన్యం నేల పాలు కావడం రైతన్నను కంట తడి పెట్టించింది. ఆరుగాలం కష్టించి పండించిన పంటను రాళ్ళ వాన ఊడ్చుకెళ్ళడంతో లబోదిబోమంటూ ఆపన్న హస్తం కోసం చేతులు చాస్తున్నాడు. జనగామ మండలంలోని పెద్దపహాడ్, ఓబుల్‌కేశ్వాపూర్, పెద్దరాంచర్ల, సిద్దెంకి, బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట తదితర గ్రామాల్లో పంటలకు నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. పంటలకే కాకుండా జిల్లాలో బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశ్వాపూర్, కొన్నె, బచ్చన్నపేట తదితర గ్రామాల్లో ఇళ్ళ పైకప్పులు లేచిపోయాయి. పై కప్పులుగా ఉన్న రేకులు గాలికి ఎగిరి వీధుల్లోని విద్యుత్ స్తంభాల తీగలకు చిక్కుకున్నాయి. రోడ్లకు అడ్డంగా భారీ వృక్షాలు నేల రాలాయి. వేల ఎకరాల్లో వరి పంటలకు, మామిడి పంటలకు తీవ్ర నష్టం కలిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో జిల్లా కలెక్టర్ ఆదివారం జనగామ మండలంలోని పెద్దపహాడ్ తదితర గ్రామాల్లో అధికారుల బృందంతో పంట చేలల్లో తిరుగుతూ జరిగిన నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. పెద్దపహాడ్ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు నామాల శ్రీనివాస్ తదితర గ్రామస్తులు తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్‌డిఎ పిడి రాంరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జనగామ ఆర్డీఓ మధు మోహన్, స్థానిక తహశీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికను అందజేస్తామని అధికారుల బృందం తెలిపింది.

ఎకరానికి 40 వేల రూపాయల నష్టపరిహారమివ్వాలి : పొన్నాల డిమాండ్

అకాల రాళ్ళవానతో జరిగిన అపార నష్టానికి బాధితులకు ఎకరాని రూ.40 వేల పరిహారం చెల్లించాలని టిపిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం కురిసిన వడగళ్ళ వర్షానికి జనగామ మండలంలోని పెద్దపహాడ్, ఓబుల్‌కేశ్వాపూర్, సిద్దెంకి, పెద్దరాంచర్ల, బచ్చన్నపేట మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు.

బాధితులను ఓదార్చారు. జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. మామిడి పంటలను పరిశీలించారు. చేతికొచ్చే దశలో ఉన్న పంటలు నేల రాలడం పట్ల ఆవేదనను వ్యక్తం చేశారు. ఇళ్ళ పైకప్పులు ఎగిరపడ్డ వారికి డబుల్ బెడ్ రూం ఇళ్ళను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని లేని పక్షంలో ఆందోళన చేస్తానమి హెచ్చరించారు.

ఆయన వెంట పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లిం గజీ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇం దిర, పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు కొన్నె మహేందర్‌రెడ్డి, నారాయణరెడ్డి, నాయకులు బడికె కృష్ణస్వామి, దూసరి ఉప్పలయ్య, జనార్ధన్‌రెడ్డి, ఆయాగ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

22 వేల ఎకరాల్లో పంట నష్టం : కలెక్టర్

శనివారం సాయంత్రం కురిసిన ఆకస్మిక వడగళ్ళ వర్షానికి జనగామ జిల్లా వ్యాప్తంగా 22వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు నిర్ధారించినట్లు కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆదివారం తెలిపారు. ఇందులో ఎక్కువగా వరి పంటకు ఎక్కువగా నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.

జిల్లాలోని రఘునాధపల్లి, జనగామ, బచ్చన్నపేట మండలాల్లోని 42 గ్రామాల్లో వివిధ పంటలకు నష్టం జరిగిందన్నారు. బచ్చన్నపేట మండలంలో 23 గ్రామాల్లో, జనగామ మండలంలో 13 గ్రామాల్లో రఘునాథపల్లి మండలంలో 6 గ్రామాల్లో తీవ్ర నష్టం వాటిలిందన్నారు. బచ్చన్నపేట మండలంలో 7222 మంది రైతులకు చెందిన 15,400 ఎకరాల్లో వరి పంట, జనగామ మండలంలోని 2477 మంది రైతులకు చెందిన 4670 ఎకరాల్లో వరి పంటకు, రఘునాథ్‌పల్లి మండలంలోని 128 మంది రైతులకు చెందిన 250 ఎకరాల్లో వరి పంటకు నష్టం జరిగిందన్నారు. బచ్చన్నపేట మండలంలో 6 ఎకరాల్లో కూరగాయల పంటలకు, అక్కడే 901 ఎకరాల్లో మామిడి రైతులు, జనగామ మండలంలోని 320 ఎకరాల్లో మామిడి రైతులు, రఘునాథపల్లి మండలంలో 11 ఎకరాల్లో మామిడి పంటలు దెబ్బతిన్నాయని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న పాక్షికంగా దెబ్బతిన్నట్టు వివరించారు.

జిల్లా వ్యాప్తంగా 9827 మంది రైతులకు చెందిన 20320 ఎకరాల్లో వరి పంటకు, 1232 ఎకరాల్లో మామిడి రైతులకు, 6 ఎకరాల్లో కూరగాయల రైతులు వడగళ్ళ వానకు నష్టం వాటిల్లిందని కలెక్టర్ చెప్పారు. త్వరలోనే ప్రభుత్వానికి ఈ మేరకు నివేదికను అందజేస్తామని తెలిపారు.

అబ్బురపడేలా ఓసిటీలో పార్టీ ప్లీనరీ వేడుకలు

తూర్పు ఎమ్మెల్యే నరేందర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల25న (రేపు) జరగబోయే ప్లీనరీని అబ్బురపరిచేలా నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఆదివారం ఓసిటీలో జరుగుతున్న నియోజకవర్గ ప్లీనరీ, సభస్థల ఏర్పాట్లను ఎమ్మెల్యే నరేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లీనరీ వేడుకలు రేపుఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయని, తొలుత అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించి తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్లీనరీకి మొత్తం 6000 మంది హాజరవుతారని, వీరిలో ప్రత్యేకంగా కార్మికులు ఉంటారని తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 46 పైగా జెండా గద్దెలు ఉన్నాయని వాటికి ఇప్పటికే రంగులు వేశామని రేపు ఉదయం ఎనిమిది గంటలకు అన్ని డివిజన్లలోని పార్టీ జెండాను ఎగరవేస్తారని అన్నారు. డివిజన్లలో జెండాపండగ అనంతరం పార్టీ శ్రేణులు ప్లీనరీ ప్రదేశానికి మంగళ హారతులు, బతుకమ్మలు తదితర సాంస్కృతి రూపంలో ఊరేగింపుగా తరలి వస్తారని తెలిపారు. పార్టీ శ్రేణులను కదిలించేందుకు ఇప్పటికే పక్క కార్యాచరణతో డివిజన్ నాయకులు క్షేత్రస్థాయిలో పనిచేశారని, బొట్టు పెట్టే కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈనెల 26న ఉదయం 8గంటలకు దేశాయిపేటలోని జర్నలిస్టు కాలనీలో ఆత్మీయ సమ్మేళనం ఉంటుందని అనంతరం, పుప్పాలగుట్టలోని పార్కులో తొలి ఆత్మీయ సమ్మేళనాన్ని భారీ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మే13 నుండి 30 వరకు వరుసగా ఆత్మీయ సమ్మేళనాలు కొనసాగుతాయన్నారు. జూన్ నెల మొత్తం కార్మికులకు లేబర్ కార్డులు ఇచ్చే కార్యక్రమం ముమ్మరంగా చేపడుతున్నట్లు ఎమ్మెల్యే నరేందర్ తెలిపారు. ఈసమావేశంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డుకట్ట వేసేదెవ్వరు..?

క్వారీగా మారిన రాళ్ల కుంట - ధ్వంసం అవుతున్న చెరువు, కుంటలు - చోద్యం చేస్తున్న సాగునీటి ఇంజనీర్లు రెవెన్యూ అధికారులు

నవతెలంగాణ-చెన్నారావుపేట



అక్కల్చెడ రాళ్లకుంట చెరువులో మట్టి మాఫియా ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని సహజ నీటి వనరులైన చెరువు కుంటలు ధ్వంసం అవుతున్నాయి. సాగునీటికి ఉపయోగపడాల్సిన చెరువులు మట్టి మాఫియాకు ప్రధాన ఆదాయ వనరుగా నిలిచాయి. మండల కేంద్రానికి పూత పెట్టు దూరంలో ఉన్న అక్కల్చెడ పరిధిలోని చెరువు కుంటలు ఎడెచ్చగా తవ్వకాలు చేస్తున్న నీటిపారుదల శాఖ ఇంజనీర్లు రెవెన్యూ అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడంపై పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక మైనింగ్ శాఖ అధికారులు ఉన్నా లేనట్టే అని చెప్పాలి కుంటలు, గుట్టలు, చెరువులు, తేడా లేకుండా పగలు రాత్రి వేళల్లో జెసిపి టిప్పర్లతో ఇష్టానుసారంగా తవ్వకాలుచేస్తూ రోడ్డుకాంట్రాక్టర్లు సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా అక్రమార్కుల ఆగడాలు రోజురోజుకు హద్దు అదుపు లేకుండా పోయిందని తవ్వకలపై పోలీసు రెవెన్యూ అధికారులుకు కాల్ చేసిన ఫలితం కూడా పోయిందని చుట్టుపక్కల రైతులు వాపోతున్నారు. 1/70 చట్టం ఉల్లంఘనకు కొనసాగుతున్న రెవెన్యూ పోలీస్ పంచాయతీ అధికారులు స్పందించకపోవడం శోద్యంగా మారింది. చెరువులను రక్షించడంలో అధికారులు ఆదా మార్చడానికి దంసమైన చెరువులే నిదర్శనం కనిపిస్తుంది. అనునిత్యమైన మరో దందా అధికారులు కనుసైగలోనే కొనసాగుతుందని ఆరోపణలు కూడా ఉన్నాయి.

అక్రమార్కులకు ఆదాయ వనరు - పోలీసుల నిఘా కరువు


అక్కల్చెడ గ్రామ పరిధి రాళ్లకుంట చెరువు దాదాపు 10 ఎకరాల విస్తీర్ణం కలిగిన రాలకుండా అక్రమాలకు ఆదయవనురుగా మారింది. చెరువుకుంట క్వారీగా మార్చేసి ధ్వంసం చేశారు 1/70 చట్టం చీపురు పుల్ల ముట్టుకున్న కేసులు పెట్టిన దాఖలు ఉండేవి. అలాంటిది ఏకంగా చెరువులలో తవ్వకాలు చేస్తూ బహటంగానే ప్రధాన రహదారిపై పర్మిట్ లేకుండా అధిక లోడుతో ట్రాక్టర్లతో, టిప్పర్లతో తీసుకొస్తున్న పోలీసులు రాకపోవడంతో చోద్యంగా మారింది పేదలపై దండ యాత్ర పరిశీలించిన అధికారులు అక్రమార్కులపై ఎందుకింత మక్కువ అని పలువురు ప్రశ్నిస్తున్నారు. 1/ 70 యాక్ట్ చట్టం ముల్లంగించిన రెవెన్యూ పోలీసు అధికారులు ఎలాంటి చట్టపరమైన చర్యలు చేపట్టకుండా ప్రేక్షక పాత్ర వహించడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి,

చెరువులను గాలికి వదిలిన సాగునీటి ఇంజనీర్లు

సహజ నీటి వనరులను పరిరక్షించాల్సిన సాగునీటి ఇంజనీర్ అధికారులు కనీసం కన్నీటి చూడని దుస్థితి చెరువులపై ఉన్నత ఇంజనీర్ అధికారులు పర్యవేక్షణ కూడా లేకుండా పోయింది, ప్రభుత్వ ఇటీవల సాగునీటి ఇంజనీర్ల కార్యాలయాన్ని ఒక గొడుగు క్రిందికి తీసుకువచ్చిన ఇంకా పర్యవేక్షణ లేకపోవడం విడ్డూరంగా మారింది, సాగునీటి వనరులైన చెరువులు, కుంటలు, కాలువలను పరిరక్షించాల్సిన ఇంజనీరు అధికారులు ఇలా విధులను ఆదమరచడం విమర్శలకు తావిస్తుంది, ఇప్పటికైనా సాగునీటి ఇంజనీర్లు, రెవిన్యూ, పోలీసు అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టి చెరువుకుంటలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడుతున్నారు. చెరువుల్లో అక్రమ తవ్వకాలు చేసి ధ్వంసానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య

నవతెలంగాణ-పెద్దవంగర



పేద బడుగు, బలహీనవర్గాల వారికి సీఎం రిలీఫ్ ఫండ్ వరమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పడమటి తండాకు చెందిన ధరావత్ మమతకు రూ.20 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25న పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించి, దేవరుప్పులలో జరిగే నియోజకవర్గ స్థాయి ప్రతినిధుల సభకు మండలం నుండి పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని పార్టీ అధ్యక్షులు పండగల వాతావరణంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, సంబరాలు జరుపుకోవాలన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతినిధుల సభకు పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళాలు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు కుటుంబ సభ్యులతో కలిసి అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, మండల అధికార ప్రతినిధి బానోత్ సోమన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి, ఆరుట్ల వెంకట్ రెడ్డి, పులుగుజ్జు కుమారస్వామి, రాసాల వెంకన్న, నీలం సోమయ్య, రెడ్డబోయిన గంగాధర్, కాసాని కుమార్, జాటోత్ శ్రీనివాస్, జాటోత్ కిషన్, ధరావత్ బుజ్జి, జాటోత్ దాస్రు, సర్పంచ్లు చింతల భాస్కర్, గుగులోత్ పటేల్ నాయక్, ధరావత్ భీమా, ధరావత్ రాజేందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శిలు రాంపాక నారాయణ, గుండు శ్రీనివాస్, దుంపల సమ్మయ్య, గుగులోత్ వాలు, ఎడ్ల చిరంజీవి, ఏడెల్లి యాకయ్య, జాటోత్ సీతారామ్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్రసాని రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ కో-ఆర్డినేటర్‌గా కాశెట్టి చందు

నవతెలంగాణ-కాశిబుగ్గ



మన్‌కి బాత్ వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన కాశెట్టి చందు నియమితులయ్యారు. ఈమేరకు ఆదివారం బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ చందు గతంలో బిజెపి ఇంటలెక్చువల్ జిల్లా కమిటీ పాటు వివిధ కమిటీల్లో సమర్థవంతంగా పని చేసి పార్టీ పార్టీ పటిష్టతకు ఎంతగానో తోడ్పడినందున ఆయన సేవలను గుర్తించి ఈపదవి అప్పగించడం జరిగిందన్నారు. అనంతరం కాశెట్టి చందు మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి అప్పగించిన జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, మాన్ కీ బాత్ జిల్లా కోఆర్డినేటర్ కంది క్రాంతి కుమార్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈటెల దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-నల్లబెల్లి



ఈటెల నిరాధారమైన ఆరోపణలు చేశాడని మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. మండలంలోని రుద్రగూడెం గ్రామంలో జాతీయ రహదారి పై యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం సురేష్ ఆధ్వర్యంలో ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి దగ్గర నుండి 25 కోట్ల రూపాయలు తీసుకున్నారని నిరాధారమైన ఆరోపణలు చేసిన సందర్భంగా నిన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విసిరిన సవాలుకు చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా ప్రమాణం చేయటానికి వెనుకాడిన ఈటల రాజేందర్. ఇకనైనా ఆధారాలు లేని మాటలు మాట్లాడకుండా ఉండాలని హెచ్చరించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి వైపు చూస్తుందని ఈటల కేసీఆర్‌కు మేలు చేయాలనే లక్ష్యంతో ఇలాంటి కుట్రలు చేస్తున్నాడని ఇది తెలంగాణ సమాజం గ్రహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రగూడెం ఉపసర్పంచ్ బైకనీ కోటి, గ్రామ పార్టీ అధ్యక్షుడు అజ్మీర తిరుపతి, మండల కాంగ్రెస్ నాయకులు మామిండ్ల రాజిరెడ్డి, వల్లపు శ్రీనివాస్,సుధాకర్,భరత్,మహేందర్,ఇతరపార్టీ నాయకులు పాల్గొన్నారు.

అకాల వర్షాలకు, ఈదురు గాలులకు దెబ్బతిన్న పంటలు


నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి, ఈదుడు గాలులకు దెబ్బతిన్న పంట చెల్లు. మండలంలోని నందిగామ, రేలకుంట ఇతర గ్రామాలలో కురిసిన అకాల వర్షానికి మొక్కజొన్న, మిరప తోటలు నేలమట్టం అయ్యాయి. చేతికందే సమయంలో అకాల వర్షాలు ఈదుడు గాలులు రావడంతో పంట నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

బసవేశ్వరుని సంస్కరణలు చారిత్రాత్మకం

సోమన్న ఆలయ చైర్మన్ రామచంద్రయ్య శర్మ

నవతెలంగాణ-పాలకుర్తి



11వ శతాబ్దంలోనే కుల రహిత సమాజాన్ని ఆకాంక్షించిన బసవేశ్వరుని సంస్కరణలు చారిత్రాత్మకమని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ వెనుక దాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. విశ్వగురు మహాత్మ బసవేశ్వరుని జయంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో జయంతి వేడుకలను సోమనాథ కళాపీఠం అధ్యక్షులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమ,గౌరవాన్ని ఆచరించడం అభినందనీయమన్నారు. సామాన్యులను మాన్యులుగాసంభావించి సంబోధించిన సంప్రదాయం సదా ఆదర్శం అని అన్నారు. నేటి సమాజంలో బసవేశ్వరుని వచనాలను ముందు తరాలకు అందించాలని తపన పడుతున్న సోమనాథ కళా పీఠంను అభినందించారు. పాలకుర్తి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా బసవేశ్వరుని విగ్రహాన్ని తీసి భద్రపరచామని, త్వరలో బసవేశ్వరుడి విగ్రహాన్ని పునః ప్రతిష్టాపన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్, ధర్మకర్త కోదూరి నరసింహ రెడ్డి, ఈ వేడుకల కార్యక్రమంలో ఆలయ ఇఓ బి.లక్ష్మీ ప్రసన్న, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డివిఆర్ శర్మ, మత్తగజం నాగరాజు,సూపరింటెండెంట్ కె.వెంకటయ్య, సోమనాథకళాపీఠం గౌరవ సలహాదారు వీరమనేని వెంకటేశ్వర్ రావు, సుంకరి భిక్షపతి, పులి గణేష్, జిలుకర వెంకన్న, మార్గం సాయి సందీప్ తేజ, అనంతోజు సోమయ్య, ముంజె రాములు, శ్రీనివాస్, యాకయ్య, చక్రవర్తుల కళ్యాణ సుందరం, బోనగిరి అశోక్, నవీన్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ పండుగ పదివేల విరాళం అందజేత

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని మణిక్యపురం గ్రామంలో జరిగిన ఎల్లమ్మ తల్లి పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని 10వేల రూపాయలు విరాళంజనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, లింగాల ఘనపురం ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మణిక్యపురం గ్రామ సర్పంచ్ చౌదరిపల్లి శ్వేతా పూర్ణచందర్, ఉప సర్పంచ్ చాపల రవి, మాజీ సర్పంచ్ రామబ్రహ్మం, రేణుకఎల్లమ్మ కమిటి అధ్యక్షుడు కనక రాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భగవత్ రామానుజుల శోభ యాత్ర గోడ పత్రికల ఆవిష్కరణ

నవతెలంగాణ-మట్టెవాడ




చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వరయోగుల శ్రీనివాస స్వామి అర్చకులు వరయోగుల లక్ష్మణ స్వామి, వరయోగులవేణుమాధవ్ స్వామి ఆధ్వర్యంలో భగవత్ రామానుజుల తిరునక్షత్రము శోభాయాత్ర గోడ పత్రిక ఆదివారం గోవిందరాజుల ఆలయ అవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రం సంఘ ఉపాధ్యక్షులు తిరునగరి రవికుమార్ పాల్గొనగా శోభాయత్ర కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాన అర్చకులు మాట్లాడుతూ మంగళ వారం సాయంత్రం ఐదు గంటలకు ఉత్సవమూర్తుల ఆలయం నుండి గోవింద రాజుల గుట్ట కింద ఏర్పాటుచేసిన స్టేజి వరకు శోభాయాత్రగా భగవత్ రామానుజులను తీసుకురాబడుతుందని తదనంతరంలక్ష మల్లెలతో అర్చన జరుగుతుందని అన్నారు. పుల్లఖండం నీరజ వారి బృందంచే సాంస్కృతిక భక్తి గీతాలాపన కార్యక్రమాలు ఉంటాయని కావున భక్తులు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని భగవత్ రామానుజుల అనుగ్రహం పొందగలరని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామానుజన్ జగదీశ్వర్ స్వామి వరంగల్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు దాస్యం శ్రీనివాస్ స్వామి, మెట్టుపల్లి శ్రీనివాస్,హనంకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఉపాధ్యక్షులు వేణుగోపాలస్వామి, దామోదర్ స్వామి, వర్ధన్నపేట ప్రధాన కార్యదర్శి దాస్యం నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు ఎస్వీ భార్గవరాం, ట్రస్ట్ బాధ్యులు రవీంద్రనాథ్ స్వామి,లీగల్అడ్వైజర్ పద్మ, సాంప్రదాయ కార్యదర్శి వేణు మాధవ్, పుల్ల ఖండంసత్యనారాయణ, కర్నే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.


ఈదురు గాలులకు కూలిన ప్లెక్సీలు, చెట్లు


నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపల్ పరిధిలో ఆదివారం సాయంత్రం వేచిన ఈదురు గాలులు, వర్షానికి చెట్లు విరిగిపడ్డాయి. అనేక చోట్ల ఫ్లెక్సీలు కూలి పడ్డాయి. మున్సిపల్ పరిధిలో పలుచోట్ల అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాలని స్థానికులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. చాలా రోజులుగా ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని, అధికారులు స్పందించి వెంటనే వాటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. చిన్న వర్షానికి ప్రధాన రహదారిపై రోడ్డుకు ఇరువైపులా మురుగునీరు, వర్షపు నీరు నిలిచి ఉన్నాయని వాటిని తొలగించాలని కోరారు. గంటల తరబడి విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి విద్యుత్తు సరఫరాను చేయాలని స్థానికులు కోరుతున్నారు.









సర్పంచ్ దంపతులకు సన్మానం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని నెల్లుట్ల గ్రామ సమీపంలో శ్రీనివాసనగర్ కాలనీ నెల్లుట్ల గ్రామంలో జాతీయ అవార్డు అందుకున్న సందర్భంగా సర్పంచ్ చిట్ల స్వరూపరాణి భూపాల్ రెడ్డి దంపతులకు, వార్డ్ సభ్యులకు ఆదివారం ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ వసంత, శ్రీనివాసనగర్ కాలనీ వాసులు నెల్లుట్ల రవీందర్ రావు, రవీందర్ రెడ్డి, నరేంద్ర రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-లింగాలగణపురం



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1995-96 ఎస్‌ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరుపుకున్నారు. తమకు విద్యాబోధన చేసినటువంటి గురువులను శాలువా మెమొంటోతో ఘనంగా సన్మానం చేశారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనంద సంతోషాలు ఆత్మీయ పలకరింపులు తీపి కబుర్లు చెప్పుకున్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

24న ఖమ్మం దీక్షా సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

ఖమ్మం జిల్లాలో ఈనెల 24న టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే నిరుద్యోగ నిరసన దీక్ష సభను విజయవంతం చేయాలని టిపిసిసి యస్‌టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ వెంకట్ నాయక్ కోరారు. ఈ నిరసన దీక్ష సభలో యస్‌సి, యస్‌టీ బుడుగు బలహీన వర్గాలు నిరుద్యోగ యువత, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మునుగోడు ఎలక్షన్‌లో రేవంత్ రెడ్డి 25 కోట్లు టీఆర్‌ఎస్ దగ్గర నుంచి తీసుకున్నారని బీజేపీ ఆరోపించాడం సిగ్గు చేటన్నారు.మునుగోడుఎలక్షన్ కన్నముందు ముగ్గురు యంఎల్‌ఏలను కొనుగోలు చేసే ప్రయత్నం చేసిన పార్టీ బిజెపి అని, ఇదంతా తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. బీజేపీ పార్టీ తెలంగాణ ప్రజలను నమ్మించి అధికారంలోకి రావాలన్న కల కలాగనే మిగులుతుందన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మీమ్ములనీ తరిమి కొట్టబోతున్నారన్నారు. అందుకే టిఆర్‌స్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల పై అనవసరంగా బురద జల్లే ప్రయత్నం చేస్తే ఆ బురదను మీరే పూసుకోవాల్సినా పరిస్థితి వస్తుందని అన్నారు.

రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలి

మండల అధ్యక్షులు జిన్నారపు రామచంద్రరావు



నవతెలంగాణ-మహబూబాబాద్

అనేక సంవత్సరాలుగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలని రేషన్ డీలర్ల సంఘం మహబూబాబాద్ మండల అధ్యక్షులు జిన్నారపు రామచంద్రరావు డిమాండ్ చేశారు. ఆదివారంరేషన్ డీలర్ల మండల సమావేశంలో రామచంద్రరావు మాట్లాడారు ఈనెల 25న హనుమకొండలో జరిగే రేషన్ డీలర్ల సదస్సుకు అందరూ హాజరుకావాలని కోరారు. మండల పరిధిలోని 63 మంది రేషన్ డీలర్లు తప్పకుండా రావాలని కోరారు. గౌరవ వేతనం ధ్యేయంగా ఏర్పాటైన ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభ ప్రతి రేషన్ డీలర్ తప్పక హజర్ కావాలని అన్నారు. 25 నుండి 30 తేదీ వరకు ఉమ్మడి జిల్లాలో జరిగే మహా సభలకు జిల్లా నాయకులు వెళతారని ఎప్పటికప్పుడు పరిస్థితి అనుగుణంగా ప్రభుత్వంతో చర్చలు జరిపి రేషన్ డీలర్ల న్యాయమైన డిమాండ్స్ అమలు చేసుకోవాలని, ప్రతి డీలర్ సమయస్ఫూర్తితో వ్యక్తిగతంగా ఒక సైనికుడిగా పని చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుంభం యాదగిరి గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కొండపల్లి కరుణాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బీర్రు వెంకట నారాయణ పాల్గొన్నారు.

ఈటెల రాజేందర్ అన్న మాటలు వెనక్కి తీసుకోవాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టిపిసిసి సభ్యులు గుగులోతు దసురు నాయక్, మండల పార్టీ అధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీకి 25 కోట్లు చేతులు మారాయని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. నిజంగా బిజెపి పార్టీ బిఆర్‌ఎస్ మీద పోరాటం చేసి ఉంటే ఢిల్లీలో జరిగిన మద్యం ముడుపుల కేసులో కెసిఆర్ బిడ్డ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎందుకు అరెస్టు చేయలేదో ముందు ఈ సమాజానికి సమాధానం చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బిజెపి బిఆర్‌ఎస్ రెండు పార్టీలు కలిసి కుట్ర పూరితమైనటువంటి ప్రచారాన్ని చేసి కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డికి వచ్చే మైలేజ్‌ను దెబ్బతీయాలనే కుట్రలో భాగంగానే మాట్లాడినట్టుగా భావిస్తున్నారు. మరోమారు ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరు ఖబర్దార్ ఈటెల ఇప్పటికైనా మీరన్న మాటలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని మండల కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరు అశోక్ గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు, చిరగాని సారయ్య, గుజ్జు నూరి బాబురావు, కూరెల్లి సతీష్, పెరుమాండ్ల ఎల్ల గౌడ్, మలిశెట్టి శ్యామ్, పాతతండా సర్పంచ్ బాలు నాయక్, ఉపసర్పంచ్ చిన్న వెంకన్న, రమావత్ స్వామి, రావుల మల్లేశం, బీమా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల ఛలో వరంగల్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల రేషన్ డీలర్ల సంగం అధ్యక్షులు గొర్రె వెంకన్న ఆధ్వర్యంలో మండల రేషన్ డీలర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రేషన్ డీలర్లు ఛలో వరంగల్ నినాదంతో ఈ సందర్భంగా వేంకన్న మాట్లాడుతూ చాలి చాలని కమిషన్‌తో కుటుంబం పోషించుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని మాకు గౌరవ వేతనం ఇవ్వాలని ప్రభుత్వానికి ఎన్ని సార్లు విన్నవించుకున్నా ముఖ్యమంత్రి మాకు న్యాయం చేయలేదు. కావున డీలర్ల సంగం రాష్ట్ర నాయకత్వం జేఏసీగా ఏర్పడి జూన్ 5న మా డిమాండ్‌ను నెరవేర్చకపోతే మేము సమ్మెకు వెళ్తామని ప్రభుత్వానికి సమ్మె నోటీసులు ఇచ్చారు. ఇట్టి విషయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈనెల 25న గౌరవ వేతనం దిశగా రాష్ట్ర జేఏసీ నాయకత్వం మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది అట్టి మీటింగ్‌కు మండల డీలర్లు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో జంపాల రమేష్ కార్యదర్శి, సట్ల రజిత శ్రీనివాస్ కోశాధికారి, మహమ్మద్ అలీ, రజిత,వెంకట్రావు,సర్వర్, రాజు, వీరాస్వామి, రాజయ్య, రాంబాబు, భారతి, రవీందర్,హేమా, రవి పాల్గొన్నారు.

నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గార్ల

నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని నేడు ఖమ్మంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో తలపెట్టనున్న నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు కోరారు. స్థానిక వర్తక సంఘం భవనంలో ఆదివారం నిర్వహించిన నిరుద్యోగ నిరసన ర్యాలీ సన్నహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇంటి కోక ఉద్యోగం పేరుతో మొదటి సారిగా అధికారంలోకి రాగా, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని వాగ్దానం చేసి రెండవ సారి అధికారంలోకి వచ్చిన నిరుద్యోగ సమస్య అలాగే ఉందని మండిపడ్డారు. నిరుద్యోగుల సమస్యలపై నేడు ఖమ్మంలో సాయంత్రం 4 గంటలకు జరగనున్న నిరుద్యోగ నిరసన ర్యాలీకి మండలం నుండి 500 మందిని తరలించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీకి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి, ముల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్, టి.కృష్ణగౌడ్, నాయకులు పి.రామారావు,పృథ్వి, షంషాద్ బేగం, విఠల్, హరి, సుందర్, పడితియా తదితరులు ఉన్నారు.

రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బయ్యారం

ఏప్రిల్ 24, 25 తేదీలలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సభలు నిర్వహిస్తుందని సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అఖిల భారత రైతు కూలీ సంఘం నక్సల్బరీ శ్రీకాకుళం, గోదావరిలోయ, కరీంనగర్ ఉద్యమాల ప్రేరణతో 1980లో ఆవిర్భవించి ఇప్పటివరకు అనేక మహాసభలు జనరల్ కౌన్సిల్స్ జరుపుతూ రైతాంగ పోరాటాలలో క్రియాశీలక పాత్రను పోషిస్తూ నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన ఈ ప్రయాణంలో అనేక ఒడిదడుగులను ఎదుర్కొన్నదని పేర్కొన్నారు. దున్నేవాడికే భూమి, రైతాంగ సమస్యలు, గ్రామీణ స్థాయి ఉత్పత్తుల సమస్యల పరిష్కారం, వ్యవసాయ కూలీల రేట్ల పెరుగుదల కొరకు అనేక పోరాటాలు నిర్వహించిందని, నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వలన వ్యవసాయరంగం రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకు పోతుందని, పంటలకు గిట్టుబాటు ధర లేక రైతాంగానికి అప్పుల భారం పెరిగి, రైతుల ఆత్మహత్యలు నేటికీ కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

వ్యవసాయ రంగాన్ని రైతాంగాన్ని కాపాడుకొనుటకు ఈ జనరల్ కౌన్సిల్ సభలలో చర్చించుకుని తగిన పోరాట కర్తవ్యాలను నిర్దేశించుకుని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ, ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించుటకు ఈ కౌన్సిల్ సభలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ సభల జయప్రదం కోరుతూ అఖిల భారత రైతు కూలీ సంఘం నిర్వహించే పోరాటాల్లో అన్ని వర్గాల రైతాంగం, ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.

పంటనష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

పంట నష్టాన్ని పరిశీలించిన సీపీఎం బృందం

నవతెలంగాణ-జనగామ

వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి అని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. శనివారం సాయంత్రం వడగళ్ల వర్షం కురవడంతో ఆదివారం జనగామ మండలంలోని పలు గ్రామాలు వడ్లకొండ పెద్దపహాడ్ గానుగు పహాడ్, కళ్యాణ్‌నగర్, ఎర్రగొల్ల పహాడ్, మరిగడి సాధికార గ్రామాలలో నష్టపోయిన పంటలను జనగామ సీపీఎం పార్టీ బృందం పర్యటించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి సీపీఎం మండల కార్యదర్శి బోడ నరేందర్ మాట్లాడుతూ వడగండ్ల వర్షంతో నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు ఒక నయా పైసా కూడా నష్టపరిహారం చెల్లించలేదు, తక్షణమే జిల్లా అధికారులు పంట నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలించి తక్షణమే ఆదుకోవాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వ హామీలకే పరిమితమైందన్నారు. జనగామ శాసనసభ్యులు ముత్తిరెడ్డిని అన్ని గ్రామాల్లో అడ్డుకోవాలని, రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. వడగండ్ల వర్షంతో రైతుల కళ్ళల్లో



కన్నీరు మిగిలిందన్నారు. రైతులకునష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రామావత్ మీటియా నాయక్,పి.ఉపేందర్, ఏదు రాములు, కే.బాలరాజు, శ్రీ రాములు, శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-జనగామ



అకాల వడగళ్ల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు. ఉరుములు, మెరుపులు, వడగండ్లు, గాలి వానతో రైతాంగాన్ని అతలాకుతలం చేసిన అకాల వర్షాలపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెంటనే స్పందించారు. శనివారం సాయంత్రమే సంబంధిత జిల్లాల కలెక్టర్లను, అధికారులను ఫోన్‌లో మాట్లాడి అప్రమత్తం చేసిన మంత్రి, ఆదివారం మరోసారి కురిసిన వానలకు నష్టపోయిన పంటలను స్వయంగా పరిశీలించారు. జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జనగామ కలెక్టర్ శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఇతర అధికారులతో కలిసి సమీక్ష చేశారు. జరిగిన పంట నష్టాల అంచనాలను తెలుసుకున్నారు. అనంతరం మంత్రి జనగామకు సమీపంలో ఉన్న పెద్దపహాడ్ గ్రామంలో పంట నష్టాలను స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డితో పాటు అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, కొద్ది రోజుల క్రితమే ప్రకృతి బీభత్సానికి రైతాంగం బలైంది అన్నారు. స్వయంగా సీఎం కెసిఆర్ ఆయా చోట్ల పర్యటించి, రైతుల పంట నష్టాలను పరిశీలించారు. రైతులకు భరోసా కల్పించారు అని తెలిపారు. పరిహారం గతంలో ఎక్కడా ఎన్నడూ ఇవ్వనంతగా ఎకరాకు రూ.10వేలు ఇస్తామని ప్రకటించారు అని గుర్తు చేశారు. ఈ నష్టాలు రైతులు మరచిపోకముందే, మరోసారి వడగండ్లు, అకాల వర్షాలు కురవడం దురదృష్టం అన్నారు. ప్రకృతి ప్రకోపిస్తే, తట్టుకోవడం తప్ప చేసేది ఏమి లేదన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోనే అందరికంటే ముందుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు మన జనగామ జిల్లాలోనే ప్రారంభించుకున్నాం అన్నారు. దీంతో కొంత నష్టాలు తగ్గాయి అన్నారు. ఇంకా పంట చేతికి వచ్చే ముందే కురిసిన వర్షాలకు రైతుల విలవిలలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని పూర్తిగా ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదన్నారు.సిఎం కెసిఆర్ స్వయంగా రైతు, రైతు కష్టాలు తెలిసిన వాడు రైతు పక్షపాతి తప్పకుండా ఆదుకుంటారని భరోసా వ్యక్తం చేశారు.పంటలు నష్టపోయిన కౌలు రైతుల కూడా ఆదుకుంటామన్నారు.ఈ విషయాన్ని కూడా సిఎం దృష్టికి తీసుకెళ్ళి రైతులకు తగిన పరిహారం అందేలా చూస్తామని వివరించారు.అలాగే అధికారులు వెంటనే రంగంలోకి దిగాలని, స్వయంగా క్షేత్రాలకు వెళ్ళి, రైతులతో మాట్లాడి, పంట నష్టాలను అంచనా వేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష, పంట నష్టాల పరిశీలనలో మంత్రి ఎర్రబెల్లితోపాటు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డియాదగిరిరెడ్డి, జిల్లాకలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, వ్యవసాయ శాఖ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-రాయపర్తి

తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఒక రోల్ మోడల్‌గా చేయడానికి సీఎం కేసీఆర్ ఒక విజన్‌తో పని చేస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తూరు, కొండూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన బిఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం అంబరాన్నంటింది. ఆత్మీయ సమ్మేళన సభలకు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి కొత్తూరు సభలో ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తూరు, ఏకే తండా, సూర్యతండా, బందనపల్లి గ్రామాలకు కోట్ల రూపాయల విచ్చించి అభివృద్ధి చేశానని వివరించారు. గతంలో గ్రామాలకు వెళ్లాలంటే సరైన రోడ్డు ఉండేది కాదని కానీ నేడు కేసీఆర్ నాయకత్వంలో రోడ్లతో పాటు గ్రామాలను సుందరంగా ఏర్పాటు చేసుకున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. రాష్ట్రంలో గందరగోళం సృష్టించాలని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నది అని దుయ్యబట్టారు. బీఆర్‌ఎస్ పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని హిత



బోధ చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని పటిష్టం చేయాలన్నారు.ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్, జడ్పీటీసీ రంగు కుమార్, జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, సర్పంచులు కందికట్ల స్వామి, దిష్ప నాయక్, అమ్మి, రంగమ్మ, ఎంపీటీసీలు రాదమ్మ రాజయ్య, వెంకన్న, పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గుగులోత్ జాజు నాయక్, జిల్లా రైతు బంధు సమితి డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి, సుభాష్ గౌడ్, మాలోత్ వసుంధర్, గారే కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

దేశం తెలంగాణ వైపు చూస్తుంది...

సంక్షేమ పథకాలు, విద్య, వైద్యం, ఐటి రంగాలలో దూసుకుపోతున్న తెలంగాణ వైపు యావత్ భారతదేశం చూస్తుందని మంత్రి దయాకర్ రావు అన్నారు. కొండూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం సభలో పాల్గొని ఆయన మాట్లాడుతూ కొండూరు, కొలనుపల్లి, జయరాం తండా, అరేగూడెం, గ్రామాల్లో సకల సౌకర్యాలు కల్పించడానికి కోట్ల రూపాయల నిధులు పెంచి పనులు చేపట్టినట్లు తెలిపారు. గతంలో రైతన్నలు దుక్కులను వదిలి కరెంటు, ఎరువుల కోసం రోడ్లెక్కి ధర్నాలు చేసేవారని కానీ బిఆర్‌ఎస్ ప్రభుత్వం మహాయంలో రైతన్నలు సంతోషంగా వ్యవసాయం చేసుకుంటున్నారని అభివర్ణించారు. గత ప్రభుత్వాలు చేసేది శూన్యం అని కెసిఆర్ నాయకత్వంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పథకాల అమలుతో ప్రజలు లబ్ధి పొందరన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావు, సర్పంచులు కర్ర సరిత రవీందర్ రెడ్డి, రాజేందర్, పెండ్లి రజిని సుధాకర్, చిరంజీవి, ఎంపీటీసీ చిర్ర ఉపేంద్ర, పీఎస్ సీఎస్ వెంకట్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, పులి సోమయ్య, దేశబోయిన ఉపేందర్, శ్యామ్ రావు, ఎల్లగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే కుట్రని వ్యతిరేకిద్దాం

ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ

నవతెలంగాణ-బయ్యారం

గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధిని కల్పించే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎస్ఆర్ఇజిఏ)ను రద్దు చేయడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, ప్రభుత్వ కుట్రలను తిప్పి కొట్టి నరేగా చట్టాన్ని పటిష్టంగా అమలు చేసుకోవడానికి పోరాడాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సంఘం మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తూ ఆయన ప్రసంగించారు. కుటుంబానికి వంద రోజులు పని కల్పించే లక్ష్యంతో చేయబడ్డ ఈ చట్టం అమలులో ప్రభుత్వమే అనేక ఆటంకాలు కల్పిస్తున్నదని, చట్టం అమలులో కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన అన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్లో కేవలం 60000 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించి పథకాన్ని నిర్వీర్యం చేయడానికి పూనుకున్నదని ఆయన విమర్శించారు. వ్యవసాయరంగం సంక్షోభంలో వుందని, పాలకులు కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టడానికి చూస్తున్నారని విమర్శించారు. కనీస మద్దతు ధర చట్టం చేయకుండా రైతాంగాన్ని వ్యాపారుల దయాదాక్షిణ్యాలకు వదిలేస్తున్నారని ఆయన అన్నారు. రైతాంగం, వ్యవసాయ కూలీలు ఎదుర్కొనే సమస్యల పై ఈ నెల 25, 26, 27 తేదీలలో ఆలేరులో జరిగే ఏఐకేఎంఎస్ రాష్ట్ర మహాసభలలో చర్చించనున్నామని, ఈ మహాసభలకు తరలిరావాలని ఆయన రైతు కూలీలకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సనప పొమ్మయ్య, మోకాళ్ళ మురళి క్రిష్ణ, నాయకులు బానోత్ నర్సింహా, మేకపోతుల నాగేశ్వరరావు, పూనెం లింగన్న, తుడుం వీరభద్రం, తొగరు కొమరయ్య, అరెం కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గిరీష్ సంఘీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలం కేంద్రంలోని కేసముద్రం విలేజ్ చైతన్య నగర్ కాలనీలోన ఉన్న సిఎస్ఐ ప్రార్థన మందిరంలో ఆదివారం వార్త ఈడి గిరీష్ సంఘీ జన్మదిన వేడుకలను కేసముద్రం మండల రిపోర్టర్ సత్యనారాయణ శుభాకాంక్షలు తెలిపి వేడుకలు నిర్వహించారు. అనంతరం వృద్ధులకు టవల్స్, అరటిపండ్లు, రొట్టెలు, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చర్చి పాస్టర్ యేసు రత్నం మాట్లాడుతూ చిన్న పిల్లలకు వృద్ధులకు పండ్ల పంపిణీ చేయడం అభినందనీయమని గిరీష్‌కి ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని పుట్టినరోజును పురస్కరించుకొని ఇలాంటి కార్యక్రమాలు చేయడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల రవి, మోరపాక జగన్, రేవంత్, భీమా నాయక్, వృద్ధులు, చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.

కేశ్యా కుటుంబానికి బాసటగా నిలిచిన న్యూడెమోక్రసీ

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన గుగులోతు కేశ్యా నాయక్ ఇటీవలే మరణించారు. వీరిది పేద కుటుంబం ఆదివారం వీరి కుటుంబానికి సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ గౌరారం గ్రామ కమిటి తరపున 25 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ గౌరారం గ్రామ కార్యదర్శి మాందాటి శ్రీనివాస్ మాట్లాడుతూ కేశ్యా నాయక్ అనారోగ్యంతో ఈ నెల 13న మరణించడం జరిగిందని, వీరిది నిరుపేద కుటుంబమని, రోజు కూలి పనులు చేసుకుంటేనే కుటుంబం గడిచే పరిస్థితిలో ఉన్నారని అన్నారు. వారి కుటుంబానికి గౌరారం గ్రామ కమిటి ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం ఇచ్చి వారి కుటుంబానికి బాసటగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ, ప్రజా సంఘాల నాయకులు నూనె లింగయ్య, భట్టు మధుకర్, కత్తుల వెంకటేష్, ధారావత్ సుమన్, చింత పుల్లయ్య, బసవయ్య, కిషన్, జగదీష్, సాలయ్య, భూక్యా లక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన : ఎమ్మెల్యే

నవతెలంగాణ-చిన్నగూడూరు



మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ గాడిపెల్లి శ్రీనివాస్ తల్లి గాడిపెళ్ళి భద్రమ్మ (85) అనారోగ్య కారణంతో శనివారం రాత్రి మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సంఘటన స్థలానికి చేరుకొని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట ఉగ్గంపల్లి ఎంపీటీసీ ఉదయమ్మ కొమురెల్లి, రైతు మండల కోఆర్డినేటర్ మంగపతి రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రాంసింగ్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, మురళీధర్ రెడ్డి, చెన్నయ్య, చెన్నారెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-వర్ధన్నపేట



ఆర్థిక ఇబ్బందుల వరకు పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దమ్మనపేట గ్రామానికి చెందిన మహేష్ (42) శుక్రవారం మధ్యాహ్నం తాగిన మైకంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా గమనించిన కుటుంబ సభ్యులు అపస్మారక స్థితిలో ఉన్న మహేష్‌ను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారంరాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి భార్య గజ్జల్లి మాధవి ఫిర్యాదు మేరకు వర్ధన్నపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడు మహేష్‌కి భార్య మాధవి కూతురు సౌజన్య ఉన్నారు.

ప్రమాదవశాత్తు ట్రాలీ ఢీ కోని వ్యక్తి మృతి

నవతెలంగాణ-గార్ల

ప్రమాదవశాత్తు ఎదురుగా వస్తున్న ట్రాలీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన విషాద సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలానికి చెందిన రాంపురం గ్రామానికి చెందిన గుండా రాంరెడ్డి(57) పాల వ్యాపారం చేస్తూ రాంపురం నుండి పులిగుట్ట తండా వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా డోర్నకల్ మండలం చింతల్ తండాకు చెందిన తేజావత్ శంకర్ ట్రాలీ నడుపుతూ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతి దేహాన్ని పోస్ట్ మార్టమ్ నిమిత్తం మానుకోట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుని కుమారుడు గుండా ఉపేందర్ రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



వివోఏల సమ్మె పట్ల ప్రభుత్వం స్పందించాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఐకెపి వివోఏలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత ఏడు రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం 7వ రోజు జిల్లా కేంద్రంలో సమ్మె శిబిరాన్ని సందర్శించి ప్రసంగించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఐకెపి వివోఏల సమస్యల గురించి రాష్ట్ర ప్రభుత్వం చలనం లేకుండా ఉండటం సరైనది కాదని విమర్శించారు. సమ్మె మరింత ఉదతం కాకముందే డిమాండ్లను పరిష్కరించాలని లేనియెడల సమ్మె ఉధృతానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. వోఏల సమ్మెకు మండల మధ్యాహ్న భోజన పథకం కార్మికులు మద్దతు తెలిపి సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, మిడ్ డే మీల్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వేముల రుజన్య, యాకమ్మ, రాధిక ఐకెపి వివోఏ నాయకులు నీలం కృష్ణవేణి, పవన్, శోభ, అనిత, మంజుల, సుధాకర్, అక్బర్ పాల్గొన్నారు.

భద్రకాళి అమ్మవారి కల్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ సభాపతి

నవతెలంగాణ-మట్టెవాడ



చరిత్ర ప్రసిద్ధిగాంచిన ఓరుగల్లు భద్రకాళి ఆలయంలో జరుగుతున్న భద్రకాళి భద్రేశ్వరుల కల్యాణోత్సవంలో రెండవ రోజు ధ్వజారోహణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం, తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం దాతలుగా వ్యవహరించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ సభాపతి సిరికొండ మధుసూదనాచారి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శేషు భారతి, సూపరింటెండెంట్ విజయ్, ఆలయ పురోహితులు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

చదువు జీవితంలో వెలుగులు నింపుతుంది


నవతెలంగాణ-కాశిబుగ్గ



చదువు మనిషి జీవితంలో వెలుగులు నింపుతుందని నరేంద్రనగర్ (గుడిబడి) ఓపెన్ స్కూల్ సెంటర్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ అజయ్ బాబు అన్నారు. కాశిబుగ్గలోని నరేంద్రనగర్ (గుడిబడి) ఓపెన్ స్కూల్‌లో ఆదివారం జరిగిన ఓపెన్ స్కూల్ ఎస్ఎస్‌సి, ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో అజయ్ బాబు మాట్లాడుతూ చదువు వలన ఉపాధి అవకాశాలు మాత్రమే కాకుండా నిరంతర విద్యాసాధనవల్ల లభించే జ్ఞానం వెలకట్టలేనిదని అన్నారు. చదువు వల్ల ప్రశ్నించే తత్వం అలబడుతుందని తద్వారా మనిషి జ్ఞానం వికసిస్తుందన్నారు. అనివార్య కారణాలవల్ల చదువులకు దూరమైన వారు తిరిగి చదువుకునేందుకు ఓపెన్ స్కూల్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తీయడం అభినందనీయం : ఎంపీపీ

నవతెలంగాణ-సంగెం



విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి ప్రతిభాపాటవ పోటీలను నిర్వహించడం అభినందనీయమని ఎంపీపీ కందగట్ల కళావతి అన్నారు. మండల కేంద్రంలోని రవిచంద్ర పాఠశాలలో ఆదివారం నిర్వహించిన నవోదయ నమూనా పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఆమె బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి టాలెంట్ టెస్టులు ఎంతగానో ఉపయోగపడతాయని, టాలెంట్ టెస్ట్ నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.నిర్వహణ కమిటీ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు,లక్ష్మణ్,సురేష్,డాక్టర్ కాంతి కుమార్‌లను అభినందించారు.గీతాంజలి డిజి స్కూలుకు నర్సంపేట విద్యార్థి మొదటి స్థానంలో,విధాత స్కూలుకు పల్లార్‌గూడ విద్యార్థులు ద్వితీయ,తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం చంద్రారెడ్డి, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు నరహరి, ఎంపిటిసి మల్లయ్య, జిల్లా ట్రస్మా మీడియా కన్వీనర్ మచ్చిక వెంకటేశ్వర్లు,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ క్రాంతి కుమార్,లక్ష్మణ్,సురేష్, ఉపాధ్యాయినిలు రాణి,వనజ,స్రవంతి,మంజుల,ఉమా,మమత,రజిని,ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, గణేష్, వివిధ గ్రామాల నుండి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ నిరసన దీక్షకు వేలాదిగా తరలిరండి

నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24 వ తేదీన ఖమ్మం జిల్లా కేంద్రంలో జరగనున్న నిరుద్యోగ నిరసన దీక్షకు యువత నిరుద్యోగులు వేలాది మంది తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, మాజీ ఎంపీపీ గూగులోత్ కిషన్ నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు ఇస్తామంటూ ప్రగల్భాలు పలికిన బిఆర్‌ఎస్ ప్రభుత్వం కనీసం నిరుద్యోగ భృతి కూడా ఇవ్వలేదని,యువకుల ప్రాణ త్యాగాలతో వచ్చిన తెలంగాణ నేడు పేపర్ లీకేజీలతో ఆత్మహత్యలు చేసుకొంటున్నారని ఇంటికో ఉద్యోగం అని కెసిఆర్ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ యువత ఆశలతో ఓట్ల చెలగాటం ఆడారు. మతం-మద్యం మత్తులతో ముంచి పబ్బం గడుపుతున్నారని అన్నారు. యువతని చైతన్య పరచి యుద్దానికి సిద్ధం చేసేందుకు కాంగ్రెస్ నిరుద్యోగ నిరసన ర్యాలీ తెలంగాణ రాష్ట్ర యువత నిరుద్యోగుల పక్షాన నిలబడి వారికి అండగా కాంగ్రెస్ పార్టీ దశల వారి ఆందోళనలో భాగంగా పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అతిరథ మహారథులు పాల్గొననున్న ఈ నిరసన దీక్షకు యువత వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు.

ఖబర్దార్ ఈటెల నోరు అదుపులో పెట్టుకో

మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్

నవతెలంగాణ-నెక్కొండ

మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ హాజరై మాట్లాడుతూ ఈతొమ్మిది సంవత్సరాల నుంచి నిటారుగా తెలంగాణ ప్రజల వైపు నిలబడి ప్రశ్నించిన ఏకైక గొంతుక,ప్రజా సమస్యలపై ప్రశ్నించిన వ్యక్తి,తన పోరాట ప్రతిపటిమనే తనను ప్రజా నాయకుడిని చెసింది మిస్టర్ రాజేంద్ర.నీలాలూచి రాజకీయం చేసే నీకు ఆత్మగౌరవం గుఱించి ఏమీ తెలుసు, కొట్లకోసం పేదోడి పొట్టగొట్టి బ్రతికిన నీవు నీతులు మాట్లాడితే ఎట్లా రాజేంద్ర, కెసిఆర్ ను ప్రసన్నం చేసుకోటానికి చిల్లర వేషాలు వేసి ప్రతిపక్ష నాయకుడిని బలహీన పరుచే వ్యాఖ్యలు చేయటమే నీచిల్లర రాజకీయాలకు నిదర్శనం రాజేంద్ర. రేవంత్‌రెడ్డినీ విమర్శిస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఉండరు.ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోనీ మాట్లాడు రాజేంద్ర అంటూ ఆయన మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ సోషల్ మీడియా కో-కోఆర్డినేటర్ సింగం ప్రశాంత్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు జాటోత్ బిక్షునాయక్,యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్ కుమార్,ఎన్ఎస్‌యుఐ మండల ప్రెసిడెంట్ భూక్య శరత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాధవత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణంకు ఇరువై వేల విరాళం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని మాణిక్యపురం గ్రామంలో ఎల్లమ్మ గుడి నిర్మాణం కోసం 20వేల రూపాయలను జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి ఆదివారం అందించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు బర్ల కుమార్, విజయ డైరీ చైర్మన్ రాగం నారాయణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తికి అవార్డులు

నవతెలంగాణ-పాలకుర్తి

లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తికి మల్టీపుల్ 320లో మెంబర్షిప్ మైల్ స్టోన్ అవార్డులు వచ్చాయని లైన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు షీలా చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి లయన్స్ క్లబ్‌కు తెలంగాణలోని అన్ని జిల్లాలో ఉన్న అన్ని క్లబ్‌ల కంటే ఉత్తమ మెంబెర్ షిప్ అవార్డును కైవసం చేసుకున్నామని తెలిపారు. లయన్స్ క్లబ్ ఇంటర్ నేషనల్ డైరెక్టర్ సునిల్ కుమార్, మల్టీపుల్ చైర్మన్ విద్యాసాగర్‌రెడ్డి, జిల్లా గవర్నర్ కన్నా పరుశరాములు, మల్టీపుల్ కార్యదర్శి ముచ్చ రాజి రెడ్డిలు అవార్డులను అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్టెడ్ గవర్నర్ ఎస్. వెంకటేశ్వర్ రావు, మొదటివైస్ జిల్లా గవర్నర్ వెంకట్ రెడ్డి, జిల్లా సెకండ్ వైస్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య, పిఆర్‌సిలు జయపాల్ రావు, తౌటం అశోక్, ఎలక్ట్ అధ్యక్షులు వీరమనేని సోమేశ్వర్ రావు, జోడు యాకన్న, గజ్జి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అగ్రికల్చర్ లీగల్ సర్వీస్ సెంటర్ ఓపెనింగ్

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ఉదయం అగ్రికల్చర్ లీగల్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి డి.రాంనర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు అగ్రికల్చర్ ఇషుట్య (సీడ్స్, ఎరువులు, పెస్టిసైడ్) ఉన్న భూమి సమస్యలు అనగా ఒకరి భూమి మరొకరికి పాస్‌బుక్‌లో రికార్డ్ అవడం,మీరు కొన్న భూమి ఏ సమస్యతో రికార్డ్ అవడం లేదనే సమస్యలు ఉన్న రైతన్నలు పోలీస్ స్టేషన్ లేదా రెవెన్యూ లేదా కోర్ట్‌కి వెళ్లడం జరుగుతుంది. ఇలాంటి పరిస్థితులను లోకల్ (మండల కేంద్రం)లో పరిష్కరించబడాలని జిల్లా జడ్జ్ అద్వర్యంలో లీగల్ సెల్ ప్రారంభించడానికి సోమవారం ఉదయం11 గంటలకు వర్ధన్నపేట రైతు వేదికలో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి డి.రామ్ నర్సయ్య తెలిపారు.

పీపుల్స్ మార్చ్ పాదయాత్ర జయప్రదం చేయండి

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందిర



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర జయప్రదం చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర అన్నారు. ఆదివారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఇంచార్జీ, ఆపార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరసింహరెడ్డితో కలిసి ఇందిరా మాట్లాడుతూ నియోజకవర్గ పరిధి ధర్మసాగర్, వేలేరు, చిల్పూరు మండలాల్లో పీపుల్స్ పాదయాత్ర జరుగతుందని ఈమేరకు రూట్ మ్యాప్ విశ్లేషించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, పేద ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా సాగిన కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మాజీ టీపిసిసి సభ్యులు గంగారపు అమతరావు, మహిళ ఉపాధ్యక్షురాలు విజయ మేరీ,కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల యాదవ రెడ్డి, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్, కోళ్ల రవి, నూకల ఐలయ్య, కొల్లూరి శివకుమార్, గడ్డమీది సురేష్, గట్టు కోటి, ఐలపాక శ్రీనివాస్, మారపాక వసంత్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉండి ఆదుకుంటాం

ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు



నవతెలంగాణ-నెల్లికుదురు

మతి చెందిన కుటుంబాలకు అండగా ఉండి వారిని ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండి ఆదుకుంటామని ఎమ్మెల్సీ, తక్కెళ్ళపల్లి రవీందర్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని మునిగల వీడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల నేతలు బైస ఎల్లయ్య, ఉప్పలయ్య తండ్రి అయినా అయిలయ్య ఇటీవలే మృతి చెందగా చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి బాధాకరమని, వీరు చేసిన సేవలు గొప్పయని తెలిపారు. వీరి కుటుంబాలకు అండగా ఉండి ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు పరామర్శించిన వారిలో గ్రామ మాజీ సర్పంచ్ పట్నం శెట్టి నాగరాజు, వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ జేరిపోతుల వెంకన్న గౌడ్, దళిత రత్న మంగళంపల్లి కన్నా తదితరులున్నారు.

భద్రకాళి ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్/తొర్రూరు

తొర్రూరు నుండి అన్నారం రూట్‌వైపు నడిచే తొర్రూరు భద్రకాళి ఆటో యూనియన్ నూతన కమిటీని నాలుగు గ్రామాల ఆటో డ్రైవర్ల సమక్షంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా కోటగిరి సంతోష్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా రావుల రాజు, కార్యదర్శిగా ముత్యం ఉపేందర్ గౌడ్, కోశాధికారిగా బచ్చలి రమేష్, గౌరవ అధ్యక్షుడిగా సిరికొండ విక్రమ్ కుమార్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు కోటగిరి సంతోష్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్ష పదవి అప్పగించడంతో మరింత బాధ్యత పెరిగిందని, ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని, రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఆటో డ్రైవర్ల కష్టసుఖాల్లో తోడుంటానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఆటో యూనియన్ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

పార్వతమ్మ గూడెం బీఆర్ఎస్ అధ్యక్షులుగా జల్లక వీరయ్య

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని పార్వతమ్మ గూడెం బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడిగా పార్టీ సీనియర్ నాయకులు జల్లక వీరయ్యను ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆదేశాల మేరకు నియమించిన్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పరుపాటి వెంకట్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరయ్య గత అనేక సంవత్సరాలుగా పార్టీ బలోపేతం కోసం కృషి చేసినందుకు గాను గ్రామ శాఖ అధ్యక్షుడుగా పదవి అప్పగిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లోని కార్యకర్తలు అందరిని కలుపుకొని పోయి ప్రజల సమస్యలు పట్టించుకోని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు నిరంతర పరిష్కరిస్తూ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆదేశాల మేరకు మండల శాఖ అధ్యక్షుడు పరిపాటి వెంకటరెడ్డి సహకారం తీసుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పరుపాటి రుక్మిణి వెంకట్ రెడ్డి,మండల కార్యవర్గ సభ్యులు మట్ట సురేష్ రెడ్డి, ఉప సర్పంచ్ నిదానంపల్లి ప్రవీణ్, నాయకులునాగయ్య, సాదు శ్రీనివాస్, ఆకుల కొమురయ్య, మట్ట చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నం పెట్టే రైతులను మోసం చేస్తే సహించం

ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్



నవతెలంగాణ-నెల్లికుదురు

అన్నం పెట్టే రైతులను తూకంలో మోసం చేస్తే సహించేది లేదని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. మండలంలోనినెల్లికుదురు శ్రీరామగిరి పిఎసిఎస్ పరిధిలోని రామన్నగూడెం, మునిగిలవీడు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, జడ్పిటిసి మేకపోత్ర శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి గుండా వెంకన్నలతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రైతుకు ఎన్ని బస్తాల ధాన్యం కాంటలు అయినాయో వాటిని వెంటనే రైతుకు చిట్టీలు ఇవ్వాలని అన్నారు. సక్రమంగా లోడ్లు చేసి పంపించక పోయినా ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. ఇక్కడ ఏదైనా ఇబ్బందికరమైన సమస్య ఉంటే మా దృష్టికి తీసుకువస్తే వెంటనే ఆ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. వడ్ల కొనుగోలు కేంద్రానికి స్థలం గ్రామంలో సొంత స్థలంగా ఏర్పాటు చేసుకునేందుకు ఏర్పాటు చేసుకుందామని అన్నారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఫోన్‌లో ఆర్డీవో మునిగల వీడు గ్రామానికి ప్రభుత్వ భూమి స్థలం ఉందని దీని పరిశీలించి పూర్తి సమాచారం అందించాలని రైతులను ఆదుకోవాలని తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువస్తే వారికి మౌలిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు బీరవెల్లి యాదగిరి రెడ్డి, పద్మ, సాయిలు, నల్లాని నవీన్ రావు, వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్, స్థానిక ఎంపిటిసి వెన్నాకుల వాణి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి జిల్లా మండల కోఆర్డినేటర్లు భూక్యా బాలాజీ నాయక్, కాసం వెంకటేశ్వర్ రెడ్డి, తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ యాదవ్, తహసిల్దార్ యోగేశ్వరరావు,మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొరపాటు వెంకటరెడ్డి, యాసమ్ రమేష్, వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

వడగళ్ల వానతో ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-లింగాలగణపురం

వడగళ్ల వాన కురవడంతో రైతులు తీవ్ర ఆందోళన పడుతున్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని జీడికల్, గుమ్మడవెల్లి, బండ్లగూడెం, లింగాల గణపురం, చీటూరు గ్రామాలలో వడగళ్ల వాన కురిసింది. చేతికి అందొచ్చిన వరి పంట నేలరాలి పోవడంతో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అకాల వర్షాల వల్ల కోసిన వరి ధాన్యం కల్లాలలో తడిసి పోతుందని, అప్పులు తెచ్చి వ్యవసాయం సాగు చేస్తే చేతికి వచ్చే దశలో ప్రకృతి వైపరీత్యాల అకాల వడగళ్ల వానలు రైతాంగని నట్టేయడం వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడదాం

సీపీఐ మండల కార్యదర్శి రాజారెడ్డి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడదామని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలో ఆపార్టీ మండల విస్తృత స్థాయి సమావేశం నాయకులు ఎండి రహమతుల్లా అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ హటావో దేశ్ కో బచావో నినాదంతో దేశ వ్యాప్తంగా మోడీ పాలనపై వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. లక్షా 40వేల కోట్ల అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపుతున్నదని ఆరోపించారు. నాలుగు వందలున్న వంట గ్యాస్ ధర 12 వందల రూపాయలకు పెంచిన బీజేపి ప్రజలు చీదరించుకుకుంటున్నారని అన్నారు. ప్రజా సంపదను అప్పనంగా, బడా పారిశ్రామిక వేత్తలకు అదానీకి కట్టబెట్టారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న రాచరిక పాలనను ప్రజలకు వివరిస్తూ, ప్రజల్ని చైతన్యంతులను చేసే పనిలో ఎర్రజెండా నాయకత్వంలో పోరాటాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. అనంతరం సీపీఐ మండల కార్యదర్శిగా తోట రమేష్‌ను నూతనంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పి. సుగుణమ్మ, జనార్దన్, జే.రమేష్, రాజు, యాదగిరి, సాయిలు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మహ్మద్ యూనస్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

పంటనష్టాన్ని పరిశీలించిన మాజీ మంత్రి పొన్నాల

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలో నిన్న కురిసిన అకాల వడగళ్ల వర్షంతో పంట నష్టపోయిన రైతులను మాజీ టీపీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదివారం పరామర్శిమచారు. ఈ సందర్భంగా తమ్మడపల్లి, చిన్నరామంచర్ల, బచ్చన్నపేట, కొన్నే, నాగిరెడ్డి పల్లె గ్రామాల్లో పర్యటించి, కిసాన్ సర్కార్ అని చెప్పుకునే ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులని వెంటనే ఆదుకోవాలని, తగిన నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల అధ్యక్షుడు వంచ వెంకటరెడ్డి, బచ్చన్నపేట టౌన్ ప్రెసిడెంట్ మహాత్మా చారి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పిన్నింటి నారాయణ రెడ్డి, మండల కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, ఓబీసీ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, మండల సోషల్ మీడియా కన్వీనర్ కవ్వం రాజు రెడ్డి, టౌన్ ఉపాధ్యక్షుడు అల్వాల రమేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్ల మహేందర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్ రెడ్డి, వేణ వందన కార్యదర్శులు అబ్బసాని కుమార్, నర్మెట చంద్రమౌళి, మూల రాజిరెడ్డి, తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు సానిక రాజు, చిన్నరంచెర్ల గ్రామా శాఖ అధ్యక్షుడు మల్గా సిద్దులు, కొన్నే గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల ఇస్తారి, నాగిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కుక్కల రాములు, బండనాగారం గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, ఉప సర్పంచ్ రాజా లింగం, ఏనుగుల రాంరెడ్డి, కొండి శ్రీను, ఇంద్రయ్య, గుడ్ల బాబు, ఐలయ్య, పర్శరాములు, బండారి మల్లయ్య, కొప్పురపు సంపత్ రెడ్డి, కనక రాజు, నర్సింహారెడ్డి, జలేందర్ రెడ్డి, బత్తిని సాయి బాబు పాల్గొన్నారు.

రైతులను ఆదుకునేందుకు ధాన్యం కొనుగోలు

రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వెంకన్న



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

దేశంలో రైతులను ఆదుకునేందుకు ధాన్యం కొనుగోలుచేస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అని రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు తోట వెంకన్న అన్నారు. మండలంలోని ఇప్పగూడెం రెవెన్యూ పరిధిలోని రంగరాయి గూడెం, కోమటి గూడెం సంయుక్తంగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాసంగి ధాన్య కొనుగోలు కేంద్రానికి ముఖ్య అతిథిగా వెంకన్న హజరై ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ వచ్చాక రైతులకు సాగునీరు పుష్కలంగా ఉండి నీటి ఆధారిత పంటలు సమృద్ధిగా పండుతున్నాయని అన్నారు. రైతుల మేలు కోరి పలు పథకాలను అమలు చేస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులను ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వమని అన్నారు. రాష్ట్రంలోనే ఓకె రెవెన్యూ పరిధిలో మూడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత ఎమ్మెల్యే రాజయ్యకు దక్కుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని మద్దతు ధరపొందాలని, దళారులను ఆశ్రయించి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గూడెళ్లి అశోక్, అనూష, డైరెక్టర్ యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే బీఆర్ఎస్ ఆవిర్భావ సంబురాలు

ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజల భాగస్వామ్యంతో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే శంకర్ నాయక్ పిలుపు నిచ్చారు.ఆదివారం మహబూబాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో, పట్టణ మున్సిపల్ వార్డుల్లో పార్టీ గద్దెలకు రంగులద్దాలని, పార్టీని నిర్మాణాత్మకంగా బలోపేతం చేయాలని అన్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొట్టాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, తెలంగాణ పట్ల కేంద్ర మోస పూరిత వైఖరిని ప్రజలకు వివరించాలి అని అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈ సారి ముందుగానే ఏప్రిల్ 25న నిర్వహించాలని నిర్ణయించామన్నారు.ఆరోజు నియోజకవర్గ వ్యాప్తంగా పండుగ వాతావరణం ఉండేలా గులాబీ మయం చేయాలని సూచించారు. పార్టీ గొప్ప తనాన్ని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని, అంశాల వారీగా నేతలు ఉపన్యాసాల ద్వారా వివరించాలని తెలిపారు. అలాగే పార్టీని నిర్మాణాత్మకంగా బలోపేతం చేయాలి అన్నారు. మహిళలు సహా, అనుబంధ సంఘాలను కలుపుకుపోవాలని, సామాజిక మాధ్యమాల వేదికగా ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని, కేంద్ర మోస పూరిత వైఖరిని ప్రజలకు వివరించాలిని అన్నారు. ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయడాన్ని నిరసిస్తూ తీర్మానాలు చేయాలి అని అన్నారు. ఈ సమావేశానికి హాజరయ్యే పార్టీ ప్రతినిధులు విధిగా గులాబీ రంగు చొక్కాలు, మహిళలు గులాబీ రంగు చీరలు ధరించాలని సూచించారు. 25వ తేదీలోగా ప్రతీ గ్రామంలో జెండా గద్దెల నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు. 25వ తేదీ ఉదయం అన్ని గ్రామాలు మండల కేంద్రాలలో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ చేసుకొని మహబూబాబాద్ పట్టణంలోని ఇల్లందు బైపాస్ రోడ్డులోని ఆర్తి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసే సమావేశానికి హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, పట్టణ పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పిటిసిలు, సొసైటీ చైర్మన్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

దేశానికే మోడల్ తెలంగాణ ప్రభుత్వం

మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సీఎం కేసీఆర్ పాలనలోతెలంగాణ ప్రభుత్వం దేశానికే మోడల్‌గా నిలిచిందని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. ఆదివారం పల్లగుట్టలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు ఆధ్వర్యంలో చిల్పూర్, లింగంపల్లి, తానేధార్‌పల్లి, ఇప్పగూడెం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో శివునిపల్లి, విశ్వనాథపూర్ గ్రామాల్లో ఒడీసీఎంఎస్ ద్వారా యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. నమిలిగొండలో బ్రిడ్జి నిర్మాణం, దేశాయ్‌తండా, ఇప్పగూడెం నుంచి రంగరాయి గూడెం మీదుగా కోమటి గూడెం బీటీ రోడ్డు మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగం గందరగోళ పరిస్థితికి గురి కావొచ్చని ఉద్దేశ్యంతో కేంద్రం సహకరించక పోయినా, రైతు పక్షపాతి సీఎం కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా 7200 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో అన్ని మండలాల్లో ప్రారంభించినట్లు తెలిపారు. సూచించారు. రాజకీయాలతీతంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందజేస్తున్నామన్నారు. స్వరాష్ట్ర పాలనలో గ్రామాలలో మౌళిక సదుపాయాలు, రోడ్ల ఏర్పాటుతోగ్రామాల సర్వతోముఖాభివృద్ధి చెందుతున్నాయన్నారు. అకాల వర్షాభావ పరిస్థితుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రత్యేక జాగ్రత్తలు వహించాలనిసూచించారు. జెడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతునురాజు చేయాలని ఉద్దేశ్యంతో దళారీ వ్యవస్థ నిర్మూలనకై కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరితా బాలరాజు,పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, చల్లా చందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి నాయకులు తోట వెంకన్న, సర్పంచులు ఉప్పల స్వామి, ఎంపిటిసి రజాక్, గుర్రం రాజు, డైరెక్టర్లు చింత ఎల్లయ్య, తోట సత్యం, కిషన్ రెడ్డి, రంగు హరీష్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, రమేష్ నాయక్, ఏపీఎంలు కవిత, రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు కోల హరిక్రిష్ణ, ప్రసాద్, రాజు, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ వివోఏల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి యాకుబ్



నవతెలంగాణ-నెల్లికుదురు

ఐకెపి వివోఎల సమ్మె కొన్ని రోజుల నుండి నిర్వహిస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం అంతర్యం ఏమిటని తక్షణమే వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ అధికారులు స్పందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి యాకూబ్ డిమాండ్ చేశారు. నెల్లికుదురు మండల కేంద్రంలో ఐకెపి వివోఎల నిరవధిక సమ్మెను ఆదివారం సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ వివోఏలు ప్రభుత్వాలు పథకాలు విజయవంతం చేసేందుకు గ్రామస్థాయిలో ఎంతో కృషి చేస్తున్నటువంటి వ్యక్తులు కేవలం వివోఏలని అన్నారు. వారిని సర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించకపోవడం విచారకరమని అన్నారు. చాలీచాలని వేతనాలతో ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొనప్పటికీ అటు ప్రభుత్వానికి ఇటు అధికారులకు గ్రామస్థాయి ప్రజలకు మధ్యవర్తిగా ఉండి ఒత్తిడితో పని చేసుకుంటూ ఎంతో ఇబ్బందులకు గురవుతున్నటువంటి ప్రభుత్వం పట్టించుకోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు అధికారులు స్పందించి వీరికి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి డొనుక దర్గయ్య, సిఐటియు మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు, హనుమంతు, అశోక్ రాము, శ్వేత, శ్రీమతి, ఉపేందర్, సంఘ యాకయ్య, రమేష్, ఇందిరా, స్వప్న, సరిత, విజయలక్ష్మి, హైమావతి, నసీహత్ బేగం, ఉషా, ఉపేందర్, వివిధ గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.

అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని ధర్నా



నవతెలంగాణ-బచ్చన్నపేట

అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని బచ్చన్నపేట రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల ఆందోళనతో సుమారుగా6 గంటల పాటు వాహనదారులకు ఇబ్బందులకు గురయ్యారు. నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి రైతులతో మాట్లాడినా లాభం లేకుండా పోయింది. జిల్లా కలెక్టర్ వచ్చి తమకు హామీ ఇచ్చేంతవరకు తమ ధర్నాను విరమించేది లేదని రైతులు ఆందోళన చేపట్టారు. అనంతరం జిల్లా రెవిన్యూ డివిజన్ ఆఫీసర్ రైతుల వద్దకు చేరుకొని గతంలో రాష్ట్రంలో కురిసిన వర్షాలకు ఏ విధంగా నష్టపరిహారం చెల్లించామో అదేవిధంగా చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ ఆందోళనకు పలు పార్టీల నాయకులు మద్దతు తెలిపారు.

వ్యాపార సముదాయాలు బహిరంగ వేలం

మున్సిపల్ కమిషనర్ గోడిసెల రవీందర్



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని వ్యాపార సముదాయాలను రిజర్వేషన్ కేటగిరీల వారిగా బహిరంగ వేలం వేయడం జరుగుతుందని ఆదివారం ఒక ప్రకటనలో వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ గోడిసెల రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్స్‌లో నాలుగు మడిగేలు (వ్యాపార సముదాయ గదులు) అద్దెకు ఇవ్వడం కోసం గాను బహిరంగ వేలం వేయుటకు ప్రకటన చేయుటకు నిర్ణయించనట్లు తెలిపారు. బస్టాండ్ దగ్గరలోని పబ్లిక్ టాయిలేట్స్‌లో రెండు గదులు కిరాయికి ఇవ్వబడుతాయి. 1వ నెంబర్ గది ఎస్టీలకు, 2వ నెంబర్ గది బీసీలకు కేటాయించనైనది. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గరలోని పబ్లిక్ టాయిలేట్స్‌లో రెండు గదులు కిరాయికి ఇవ్వబడుతాయి. 3వ నెంబర్ గది ఎస్సీలకు, 4వ నెంబర్ గదిని ఓసిలకు కేటాయించినట్లు తెలిపారు. బహిరంగ వేలం కమీషనర్ పురపాలక సంఘం వర్ధన్నపేట సమక్షంలో నిర్వహించబడును. క్రమ సంఖ్య గది నెంబర్ రిజర్వేషాన్ కేటగిరి వేలం డిపాజిట్ వేలం ప్రారంభ ధర రూపాయలు ఎస్సీ, ఎస్టీ, బీసీలు 5000 రూపాయలు ఈ నెల 26వ తేదిలోపు మున్సిపాలిటి కార్యాలయంలో 2000 రూపాయలు చెల్లించి పేరు నమోదు చేసుకొని ధరఖాస్తు పొందాలని తెలిపారు. ఈ నెల 26 వ తేదిలోపు 2000 రూపాయలు చెల్లించిన వారు మాత్రమే వేలం పాట రోజున 5000 డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొంటారని, ఈ నెల 28వ తేదిన ఉదయం 11:00 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో వేలం పాట నిర్వహించబడుతుందని తెలిపారు. దరఖాస్తు ఫారం కొరకు మున్సిపల్ కార్యాలయంలో ఇంఛార్జి మేనేజర్ కే.కిరణ్‌ని సంప్రదించాలన్నారు.

బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆదివారం మండల పార్టీ కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 22 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 25వ తారీఖున టిఆర్ఎస్ (బిఆర్ఎస్) ఆవిర్భవ వేడుకలను గ్రామ గ్రామాన నిర్వహించి విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ ప్రాంతంలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ ప్లీనరీకి క్రియాశీల కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర మండల నాయకులు, పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి, కక్కర్ల శ్రీనివాస్ గౌడ్, శివాజీ, మోహన్ రెడ్డి, చేరాలు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలంలోని ఆకేరు వాగులో ఆదివారం గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకున్న మృతదేహం తాలూకు బంధువులు వర్ధన్నపేట చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి వరంగల్ నగరంలోని కరీమాబాదుకు చెందిన స్వప్న తమ తల్లిగా గుర్తించారు. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ నగరంలోని కరీమాబాద్ చెందిన కోల పుష్ప (55)ఈనెల 20వ తేదీన అనారోగ్య కారణాల వలన ఇంట్లో నుండి ఎవరికి చెప్పకుండా ఎటో వెళ్లి పోయిందని పుష్ప పెద్ద కూతురు గై స్వప్న వర్ధన్నపేట పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. బంధువులు చుట్టుపక్కల ఎక్కడ వెతికిన ఆచూకీ లభించలేదని తెలిపారు. ఆదివారం ఉదయం వర్ధన్నపేట ఆకేరు వాగులో గుర్తు తెలియని శవం లభ్యమైనట్లు సోషల్ మీడియాలో పోలీసులు తెలిపిన వివరాల మేరకు తెలిసిన వారి ద్వారా మాకు సమాచారం అందడంతో కుటుంబ సభ్యులతో వర్ధన్నపేట చేరుకొని మృతదేహాన్ని పరిశీలించగా మా అమ్మగారు అయిన పూల పుష్పదే అని గుర్తించినట్లు వారు ఫిర్యాదులు పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామారావుతెలిపారు.మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

వీఆర్ఏల వేతన వ్యధలు..? అప్పుల బాధలు..?

10,500ల జీతంతో బతుకు భారం - అప్పుల భాదతో ఆత్మహత్యలు

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వీఆర్ఏలు అందరూ చాలి చాలని జీతంతో కుటుంబాలను పోషించలేక కన్న తల్లిదండ్రులకు పిల్లలకు సరైన పౌష్టికాహారం మరియు మెరుగైన వైద్యం అందించలేక చాలా ఇబ్బంది పడుతున్నారు. దేశంలో రాష్ట్రంలో కనీస వేతన చట్టాలు ఎన్నో అమలులో ఉన్నప్పటికీ 24 గంటలు ఉద్యోగ బాధ్యత కలిగిన వీఆర్ఏలకు మాత్రం కేవలం 10500 జీతం ఇవ్వడం శ్రమ దోపిడీగా భావించవచ్చు. కేవలం జీతం మీద ఆధారపడే వీఆర్ఏ ఈ రోజు పెరుగుతున్న ధరలు దృష్టిలో పెట్టుకొని నెలకు సుమారు 25000 రూపాయలు అవసరం కానీ పేరుకు ప్రభుత్వ ఉద్యోగం అయినా బంగారు తెలంగాణలో ఒక వీఆర్ఏ ప్రతీ నెలకు ఇంకో 15,000 రూపాయలు అప్పు చేసి జీవనాన్ని కొనసాగించాల్సిన పరిస్థితిలో ఉన్నారు. ఉన్నత చదువులు చదివిన వారసత్వ మరియు రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ పాయింట్ ఏపిపిఎస్సి ద్వారా నియామకం అయిన డైరెక్ట్ రిక్రూట్మెంట్ వీఆర్ఏలు తెలంగాణలో వాళ్ళ కుటుంబాన్ని పోషించలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్నారు. గ్రామాలకే పరిమతం అయిన విఆర్ఎలు వచ్చే అరకొర జీతానికి అధికారుల ఆదేశాల మేరకు రోజుకు సుమారు 100 రూపాయల రవాణా ఖర్చుతో మండల కార్యాలయాలకు వచ్చి వీఆర్ఏలు వెట్టిచాకిరి చేయవలసి వస్తుంది. ప్రస్తుతం విఆర్వో వ్యవస్థ రద్దు చేయడం వలన విఆర్వోలు నిర్వహించే అన్ని విధులు వీఆర్ఎలు చేస్తున్నారు. వీఆర్ఎలు గ్రామాలలో అన్ని శాఖలకు అనుబంధంగా ఉంటూ 24/7 అత్యవసర సేవలు అన్ని సమయాలు సెలవులతో పండుగలతో సంబంధం లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే వీఆర్ఏలకు కనీస ఉద్యోగికి ఉండే వసతులు కూడా లేవు. వీఆర్ఏలకు పే స్కేలు లేదు, పిఎఫ్ లేదు, మెటర్నిటీ, క్యాజువల్ సెలవులు లేవు, ఈఎస్ఐ లేదు, హెల్త్ కార్డ్స్ లేవు, ఉద్యోగ భద్రత లేదు, సమయ పాలన లేదు, పదోన్నతులు లేవు. ఉద్యోగ, ఆర్థిక, మానసిక బాధతో ఎంతో మంది వీఆర్ఎలు మరణిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 23000 మంది వీఆర్ఏలు ఉన్నారు. ఇందులో 20000 మంది వారసత్వం ద్వారా 3000 మంది డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా నియామకం అయ్యారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు 2017 ప్రగతి భవన్ హామీ, 2020 అసెంబ్లీలో కొత్త రెవెన్యూ చట్టం తీసుకువస్తూ వీఆర్వో వ్యవస్థ రద్దు చేస్తూ అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలు అందరినీ పే స్కెల్ ఎంప్లాయిస్‌గా గుర్తిస్తామని, అర్హులకు పదోన్నతులు కల్పిస్తామని, 55 సంవత్సరాలు నిండిన వారసులకు ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చి 2 సంవత్సరాలు పూర్తి అయ్యింది. రెండు సంవత్సరాల నుండి మంత్రులకు ఎమ్మెల్యేలకు వినపత్రాలు ఇచ్చినా ప్రయోజనం లేకపోవడంతో తెలంగాణ ఉద్యమమే ఆదర్శంగా 80 రోజులు సమ్మె చేసి 50 మంది వీఆర్ఏల ప్రాణాలు కూడా కోల్పోయారు. మునుగోడు ఎన్నికల కోడ్ ముగియగానే జీవోలు విడుదల చేస్తాము అని చెప్పి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, మంత్రి కేటీఆర్ సమ్మె విరమింపజేశారు. సమ్మె విరమించి ఆరు నెలలు గడిచినా మంత్రి కేటీఆర్ పలుసార్లు చర్చలు జరిపినా ఏ ఒక్క జీవో ఇప్పటి వరకు విడుదల కాలేదని శివరాత్రి రోజున ఇచ్చిన హామీలు అమలు కాక వీఆర్ఏల జీవితాల్లో ప్రతి రోజు జాగారలే మిగిలాయని అన్ని విధాలుగా వీఆర్ఏలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది అని వీఆర్ఏలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట బాలాజీ గార్డెన్స్‌లో మహాత్మా గాంధీ విద్యాలయం 1992-93 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యాబోధన చేసిన పూర్వ ఉపాధ్యాయులను సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విద్యాలయం కరస్పాండెంట్ కేదాసి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మారుతున్న కాలానికనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు వస్తున్నాయని విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందక పోవడం బాదాకరమైన విషయమన్నారు. మహాత్మాగాంధీ విద్యాలయంలో విలువలతో కూడిన విద్యా విధానంతో పాటు ఉత్తమ ఫలితాల సాధనలో ఇటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం చిత్తశుద్ధితో పనిచేసి విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా విద్యా బోధన కొనసాగేదన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు శీలం సారయ్య, వెల్గటి కిషన్‌రెడ్డి, లక్ష్మణ్, మహ్మద్ హైమద్, వేణుగోపాల్, రుషేంద్రమణి పాల్గొన్నారు.

దేశ ఆర్థిక అభివృద్ధిలో యువత పాత్ర కీలకం

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్

నవతెలంగాణ-హసన్‌పర్తి

దేశ ఆర్థిక అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధి పెగడపల్లి శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండోర్ గేమ్స్, ఫుడ్ కోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మారుతున్న కాలానికనుగుణంగా యువత నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధిని సాధించడమే కాకుండా పలువురికి ఉపాధి



అవకాశాలు కల్పించి ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత తన నైపుణ్యాన్ని మెరుగుపర్చుకొని ముందుకు సాగితే తప్ప అనుకున్న లక్ష్యాలను సాధించలేరని అన్నారు. యువత తలుచుకుంటే సాధించలేనిది ఈ ప్రపంచంలో ఏది లేదన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాల ద్వారా ఉన్నతంగా రాణించాలన్నారు. ఇన్‌స్పెక్టర్ దయాకర్, ఎస్సై రాజుకుమార్, సతీష్, కార్పోరేటర్లు సిరంగి సునిల్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు నరెడ్ల శ్రీధర్, ఇండోర్ గేమ్స్, ఫుడ్ కోర్టు నిర్వాహకులు, పాల్గొన్నారు.



రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ప్రకటించాలి

రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్

నవతెలంగాణ-హసన్‌పర్తి

రేషన్ డీలర్లకు ప్రభుత్వం గౌరవ వేతనాన్ని ప్రకటించాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలగాని మోహన్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జాక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూన్ 5వ తేదీన జాక్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన రేషన్ డీలర్ల నివరదిక సమ్మె నోటీసును రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్‌కు ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే ఈనెల 25వ తేదీన కేయూ మొదటి గేటు నుంచి ర్యాలీగా ఏజీఆర్ గార్డెన్స్ వెళ్లి సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. హలో రేషన్ డీలర్-చలో హన్మకొండ అనే నినాదంతో హసన్‌పర్తి మండల ప్రతి రేషన్ డీలర్ల కుటుంబ సభ్యులు, వారి బ్యాలన్స్‌లతో సభకు హాజరుకావాలని కోరారు. రేషన్ డీలర్ల గౌరవ వేతన సాదన సభను విజయవంతం చేసేందుకు రేషన్ డీలర్లు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొలిపాక రాజసాంబయ్య, ఉపాధ్యక్షులు రాజ్యలక్ష్మి, కోశాధికారి మేకల తిరుపతి, ప్రచార కార్యదర్శి మేకల సిద్దార్థ, కార్యవర్గ సభ్యులు వై.ఎల్లయ్య, వై.శ్రీధర్, శ్రీనివాస్, కనకమ్మ, సీహెచ్.వకులాదేవి, నమిండ్ల రమేష్, చిదర రమేష్, చిర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'పరిహారం ఇప్పించడంలో ఎమ్మెల్యే వైఫల్యం'

నవతెలంగాణ - శాయంపేట

మార్చి నెలలో కురిసిన అకాల వర్షాలకు వేల ఎకరాలలో పంట నష్టం వాటి ల్లిందని, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పంట నష్టపరిహారం ఇప్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మంద సురేష్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. నర్సంపేట ప్రాంతంలో ఈదురు గాలులతో కూడిన అకాల వర్షాలకు పంటలకు నష్టం వాటిల్లగా, సీఎం కేసీఆర్ పరిశీలించి రైతులకు ఎకరాకు పదివేల చొప్పున ఇస్తామని ప్రకటించిన, ఇప్పటివరకు చెల్లించకపోవడం హాస్యాస్పదమన్నారు. పంటలు కోతలకు వస్తున్న కూడా కేసీఆర్ రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా, అన్నం పెట్టే రైతుకు భరోసా కల్పించకుండా పేపర్ ప్రకటనలకే పంట నష్టపరిహారాన్ని పరిమితం చేశారని విమర్శించారు. 12 కోట్ల బడ్జెట్ పంట నష్టపరిహారానికి విడుదల చేశామని ప్రకటించిన సీఎం కేసీఆర్, రైతుల అకౌంట్లోకి డబ్బులు ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

బాలుడి మృతిపై నత్తనడకన విచారణ

13 రోజులైన విచారణకు సహకరించని వైద్యుడు

పోలీసు, వైద్య శాఖ అధికారులకే చుక్కెదురు

లొంగని వైద్యుడి తీరుపై పలు అనుమానాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలో వైద్యం వికటించి బాలుడి మృతి చెందిన ఘటన ఈ నెల 10వ తేదీన జరిగింది. 13 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు వైద్యం చేసిన డాక్టరు విచారణకు సహకరించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసు, వైద్య శాఖ అధికారులకే చుక్కలు చూపిస్తున్న ఆ వైద్యుడి తీరుపై గ్రామంలో చర్చనీయాంశమైంది. చిన్న విషయానికే అతిగా స్పందించే పోలీసులు వైద్యం వికటించి బాలుడి మృతి చెందిన ఘటనపై ధర్నా, రాస్తారోకో చేసి ఒత్తిడి చేసిన కేసు విచారణ నత్తనడకన సాగడం వెనుక ఉన్న ఆంతర్యమేంటనే సందేహాలు గ్రామస్తులను తొలచివేస్తున్నాయి. వివరాల్లోకి వెళితే... మండల కేంద్రానికి చెందిన బీఏఎంఎస్ డాక్టర్ సముద్రాల శంకర్ ఈ నెల 10వ తేదీ ఆదివారం సాయంత్రం ఇదే గ్రామానికి చెందిన మీసరకొండ సత్యనారాయణ కొడుకు అవినాష్ (13)కు వైద్య సేవలు అందించారు. అయితే డాక్టర్ వైద్య సేవలు అందించిన కొద్ది సేపటికే అవినాష్ పరిస్థితి విషమించడంతో హుటాహుటిన ఎంజీఎంకు తరలించగా మార్గ మద్యలో మృతి చెందాడు. వైద్యం వికటించి తన కుమారుడు మృతి చెందినట్లు బాలుడి తండ్రి సత్యనారాయణ కుటుంబ సభ్యులు హసన్‌పర్తి ప్రధాన రహదారిపై, సముద్రాల శంకర్ వైద్యుడి ఆసుపత్రి ముందు ధర్నా, రాస్తారోకో చేశారు. ఇన్‌స్పెక్టర్ రావుల నరేందర్ మృతుని కుటుంబానికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో మృతుడి కుటుంబ సభ్యులు ఆందోళనను విరమించారు. ఇన్‌స్పెక్టర్ రావుల నరేందర్ మృతుడి తండ్రి పిర్యాదు మేరకు



వైద్యుడు సముద్రాల శంకర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఘటన జరిగిన రోజు నుండి డాక్టర్ సముద్రాల శంకర్ ఆసుపత్రిలో అందుబాటులో లేకపోవడంతో ఇటు పోలీసులు, అటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు విచారణ సాధ్యం కాలేదు. ఈ విషయంపై జిల్లా వైద్య శాఖ అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. వెంటనే అడిషనల్ డీఎంహెచ్‌ఓ మదన్‌మోహన్ ఈ నెల13న సముద్రాల శంకర్ ఆసుపత్రిలో విచారణ చేపట్టారు. సంబందిత వైద్య వివరాలను లిఖిత పూర్వకంగా అందజేయాలని అడిషనల్ డీఎంహెచ్‌ఓ మదన్‌మోహన్ ఫోన్‌లో శంకర్ డాక్టర్‌ను ఆదేశించారు. అడిషనల్ డీఎంహెచ్‌ఓ విచారణకు వచ్చి 10 రోజులు పూర్తి అయినా ఇప్పటి వరకు సంబందిత వివరాలను తెలియజేయకపోవడమే కాకుండా గత 13 రోజులుగా పోలీసులకు లొంగిపోకుండా తప్పించుక తిరుగుతున్న వైద్యుడి తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబందిత పోలీసు అధికారుల తక్షణమే స్పందించి పరారీలో ఉన్న డాక్టర్ శంకర్‌ను వెంటనే అదుపులోకి తీసుకొని బాదిత కుటుంబానికి న్యాయం చేయాలని పలు రాజకీయ నాయకులు కోరుతున్నారు. ఈ విషయంపై డాక్టర్ సముద్రాల శంకర్‌ని ఫోన్‌లో వివరణ కోరగా తాను హైపర్ టెన్షన్‌తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నానని త్వరలోనే ఏసీపీ ముందు లొంగిపోయేందుకు తాను సిద్దంగా ఉన్నట్లు తెలిపారు.

రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు ఈటలకు లేదు

నవతెలంగాణ టేకుమట్ల

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు ఈటల రాజేందర్ కు లేదు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. రేవంత్ రెడ్డి పై ఈటల రాజేందర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం ఈటల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతు దేవాలయ భూములను కాజేసిన వ్యక్తి ఈటల రాజేందర్ అని ప్రతిపక్షంలో ఉంటే ఎక్కడ కేసులు పెడతారో అనే భయంతో బిజెపి పార్టీలో చేరిన వ్యక్తి ఈటెల రాజేందర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన వుంటూ తొమ్మిది సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతు రేవంత్ రెడ్డి అని అన్నారు. రేవంత్ రెడ్డి పై నోరు జాడితే ఖబడ్దార్ అని హెచ్చరించారు. పూటకో పార్టీ మార్చే నీవు ప్రజల కొరకు, ప్రజల కోసం, ప్రజలే దేయంగా పనిచేస్తున్న వ్యక్తిపై



మాట్లాడితే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తిప్పిరెడ్డి కష్టారెడ్డి, మోతె రాజమౌళి, తోడేటి కుమార్, మాదాసి మహేందర్, నాంపల్లి వీరేశం, దాసారపు సదానందం, యువజన నాయకులు అల్లం సతీష్ నూనేటి రమేష్,నానవేణి రాజు, పండుగ అనిల్,బోండ్ల మహేష్, బోయిన మధుకర్ ,సాయి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సుబేదారి

మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు హనుమకొండ జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి మేన శ్రీను తెలిపారు.తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారు పోటీ పరిక్షల ఉచిత శిక్షణ గ్రూప్ -4 పరిక్షల కోసం 2023-24 విద్యా సంవత్సరంలో 100 మైనారిటీస్ అభ్యర్థులకు గ్రూప్స్ లో ప్రతిభ చాటేందుకు హనుమకొండలో పేరున్న కోచింగ్ సెంటర్ల ద్వార ఉచిత శిక్షణ అందించనుందని అన్నారు. ఈ మేరకు తెలంగాణా రాష్ట్ర మైనరిటిల స్టడీ సర్కిల్ , కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్ ద్వార నోటిఫికేషన్ జారి చేసింది. ఆఫ్ లైన్ ద్వార డిగ్రీ పూర్తి చేసుకున్న మైనరిటిల అభ్యర్తుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించడమైనది. ఇట్టి ఉచిత శిక్షణ 45 రోజులు ఇవ్వబడునని తెలిపారు. కావున ఆసక్తి గల విద్యర్థులు దరఖాస్తును జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి కార్యాలయం , హనుమకొండ ,ఐ డీ వో సి కాంప్లెక్స్, సుబేదారి , హనుమకొండలో సంప్రదించగలని తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 20 ఉదయం 10.30 నుంచి 28 4.00 వరకు సమర్పించాలన్నారు. ఇట్టి శిక్షణా కార్యక్రమంపై సందేహాలు గల వారూ 7330990322 సంప్రదించగల రన్నారు. అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీ విద్యా ర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి ప్రకటన లో తెలిపారు.

పేదలకు అన్నదానం


నవతెలంగాణ మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని కాలేశ్వరం వాస్తవ్యులు మాడుగుల బాపు శర్మ, అరుణా అమ్మ 50వ వివాహ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా వారి కుమారుడు మాడుగుల పవన్ శర్మ శ్రీ కాలేశ్వరా ముక్తిశ్వార సన్నిధానంలో కడు పేదలకు, భక్తులకు ఆదివారంఅన్నదానం చేయడం జరిగింది. ఈ పూట భోజన దానంచేశ్వారు.



అనునిత్యం జనపక్షం

నవతెలంగాణ



7

జయశంకర్-భూపాలపల్లి, ములుగు, హనుమకొండ

సోమవారం 24 ఏప్రిల్ 2023

డార్విన్ సిద్ధాంతం తొలగింపు అహేతుబద్ధ నిర్ణయం

టిపిటిఎఫ్ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు వి దిలీప్



నవతెలంగాణ - ములుగు

డార్విన్ సిద్ధాంతం తొలగింపు అహేతుబద్ధ నిర్ణయం అని టిపిటిఎఫ్ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు వి దిలీప్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్యావిధానం రూప కల్పనలో భాగంగా అశాస్త్రీయమైన విధానాలను కేంద్ర ప్రభుత్వం చాలా వాటిని బలవంతంగా దేశం పై రుద్దాలని ప్రయత్నిస్తున్నదని, అందులో భాగంగానే పాఠ్యాంశాల రూపకల్పనలో కూడా చాలా అంశాలను తీసి వేసి విద్యార్థుల మనసుల్లో ఒక వర్గం ప్రజలపై ద్వేష భావన కలిగేలా పాఠ్యాంశాలను చొప్పిస్తున్నదన్నారు. చరిత్రను చరిత్రగా కాకుండా వక్రీకరణతో వారిదైన అజెండాను నేర్పించే టట్టుగా సిలబస్‌ని రూపొందిస్తున్నదని, ఇటీవల ఎన్సిఇ ఆర్టి(ఎన్సిఇఆర్టి) హేతుబద్ధీకరణ పేరుతో "డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతా"న్ని తొలగించి హేతుబద్ధత పై, శాస్త్రీయ ఆలోచన విధానంపై దాడికి దిగుతున్నారని అన్నారు. విద్యార్థులలో జీవి పుట్టుక గురించిన ,సృష్టి ఆవిర్భావం వంటి శాస్త్రీయ, హేతుబద్ధ ఆలోచనలు పెరిగితే మతతత్వ శక్తులు చెప్పే అసంబద్ధ విషయాలు చర్చలో నిలపడవని భావించి విద్యార్థులను, సమాజాన్ని అజ్ఞానంలో ఉంచడానికి ఇటువంటి చర్యలకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతున్నద న్నారు. హేతుబద్ధీకరణ అంటే అశాస్త్రీయమైన విషయాల తొలగింపు ,నూతన శాస్త్ర సాంకేతిక అంశాల మేళవింపుతో ఉండాలి కానీ ఎన్సిఈఆర్టి కేంద్ర ప్రభుత్వ మార్గదర్శనం తో శాస్త్రీయ అంశాల తొలగింపునకు పూనుకున్నదన్నారు. ఇది కేవలం విద్యార్థులను మాత్రమే కాదు భావి సమాజం మొత్తాన్ని అజ్ఞాన అంధకారంలోకి తీసుకుపోయే తిరోగామి చర్యగా టిపిటిఎఫ్ (టిపిటిఎఫ్) భావిస్తున్నదని వి దిలీప్ తెలిపారు. పాఠ్యపుస్తకాల్లో శాస్త్రీయ విషయాల తొలగింపు, చరిత్ర వక్రీకరణ, అశాస్త్రీయ విషయాల బోధనను ఉపాధ్యాయులు, మేధావులు అందరూ ఖండించాలని కోరారు. అంతేకాక పౌర సమాజం కూడా దీనిపై పెద్దయెత్తున నిరసన తెలిపితేనే కేంద్ర ప్రభుత్వం వెనకకి తగ్గుతుందని శాస్త్రీయ, వైజ్ఞానిక ,హేతుబద్ధ సమాజ నిర్మాణమే మెరుగైన సమాజంగా పురోగమిస్తోందని తెలిపారు. ఇందుకు పౌరసమాజం పాలకులపై ఒత్తిడి తేవాలని కోరారు.

మే 31 వరకు దరఖాస్తు స్వీకరణ

శ్రీ వేకటేశ్వర బధిరుల పాఠశాల(వరంగల్) ప్రిన్సిపల్ జే లక్ష్మీ నరసమ్మ



నవతెలంగాణ- ములుగు

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర బధిరుల పాఠశాలలో 2023-24 సంవత్సరానికి గాను దరఖాస్తులను ఏప్రిల్ 1 నుండి ప్రారంభించడం జరిగిందని ఈ దరఖాస్తులు మే 31 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని శ్రీ వేకటేశ్వర బధిరుల పాఠశాల,వరంగల్ ప్రిన్సిపాల్ జే లక్ష్మి నర్సమ్మ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంవారు మయూరి గార్డెన్ లైన్, ప్రగతి నగర్ కాలనీ ఫేస్-2, పోస్ట్ ఎన్‌ఐటి, వరంగల్ అర్బన్ లో నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర బధిరుల పాఠశాలలో 2023- 24 సంవత్సరం ప్రవేశాలకుగాను ములుగు జిల్లాలోని అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఆమె తెలిపారు. మే 31 వరకు దరఖాస్తులు చేసుకోవాలని, ఈ దరఖాస్తులు 1వ, 2వ, 3వ తరగతి చదువుతున్న విద్యార్థులు, 6 సంవత్సరాల నుండి 10 సంవత్సరాల వరకు వయస్సు ఉన్న విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. తప్పని సరిగ్గా ఈ క్రింద తెలిపిన పత్రాలను అభ్యర్థులు తీసుకోనిరావాలని, ప్రవేశం పొందినవారికి ఉచితంగా హస్టల్ వసతి, 10 వ తరగతి వరకు ఉచితంగా బోధన ఉటుందన్నారు. విద్యార్థులు ఈ కింద తెలిపిన పత్రాలు తప్పకుండా తీసుకోనిరావాలని వికలాంగుల సదరం సర్టిఫికేట్, జనన ధవీకరణ పత్రం, టీసి (బదిలీ సర్టిఫికేట్), రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కులం, ఆదాయం సర్టిఫికేట్, 4 పాస్ ఫోటోస్ తీసుకురావాలని తెలిపారు.మిగతా వివరాలకు కింది ఫోన్ నెంబర్లు 6300585912, 9866078731, 8008136309, 8897310279, 8801117608ను సంప్రదించాలని అన్నారు. మరిన్ని వివరాలకు శ్రీ వేంకటేశ్వర బధిరుల పాఠశాల, మయూరి గార్డెన్ లైన్, ప్రగతి నగర్ కాలనీ ఫేస్-2, పోస్ట్:- ఎన్ఐటి, హన్మకొండ హన్మకొండ జిల్లా -506004 ను సంప్రదించాలని ఆమె కోరారు.

నేడు హేమాచలంలో వేలం

నవతెలంగాణ-మంగపేట

ఈ నెల 17న నిర్వహించిన వేలంలో వాయిదా పడ్డ కొబ్బరి కాయలు, పూజా సామాగ్రి అమ్ముకును హక్కు, తలనీలాలు పోగు చేసుకునే హక్కు, కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్కు వేలం పాటలను సోమవారం నిర్వహించనున్నట్లు ఈవో శ్రవణం సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనువారు కమీషనర్ దేవాదాయ ధర్మదాయశాఖ హైద్రాబాద్ తుది ఉత్తర్వులకు లోబడి షెడ్యూల్ లో పేర్కొన్న ధరావత్తు చెల్లించాలన్నారు. వేలం పాటల కాల పరిమితి 2023 ఏప్రిల్ 25 నుండి 2023 మే 25 వరకు మాత్రమే నిర్వహించబడతాయని ప్రకటనలో పేర్కొన్నారు.



ఎన్హెచ్ఆర్సి విధి విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి

జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ముఖ్య సలహాదారు రిటైర్డ్ ఏఎస్పీ సదానందరెడ్డి

నవతెలంగాణ - ములుగు

జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యను ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం, కేశవాపూర్ గ్రామంలోని వారి స్వగృహంలో ఎన్హెచ్ఆర్సి రాష్ట్ర ముఖ్య సలహాదారులు, పీపుల్స్ ప్రొటెక్షన్ పార్టీ వ్యవస్థాపకులు, రిటైర్డ్ ఏఎస్పీ వి సదానందరెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. వీరికి వెంకటాపూర్ మండల అధ్యక్షులు బొచ్చు రాజేందర్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోలోజు రామూర్తి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సదానందరెడ్డి మాట్లాడుతూ అనతికాలంలోనే ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళుతూ జాతీయ మానవ హక్కుల కమిటీ బలోపేతం చేస్తూ జిల్లా కమిటీలు ఏర్పాటుకై కషి చేస్తున్న ప్రతిఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఎన్హెచ్ ఆర్సి విధివిధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అవినీతి రహిత సమాజం కోసం ప్రజల్లో చైతన్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎలకంటి రాజు, ములుగు జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ నాయక్, ప్రధాన కార్యదర్శి శనిగరపు ప్రవీణ్, ములుగు మండల ప్రధాన కార్యదర్శి సాధు రాకేష్ నాయకులు రతన్ సింగ్, హట్యానాయక్, ఇసంపెల్లి పోశాలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏఎస్పీగా స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్న సదానందరెడ్డిని ములుగు జిల్లా నాయకులు శాలువతో ఘనంగా సన్మానించారు.

నిర్మాణం పూర్తైనా... !?

ప్రారంబానికి నోచుకోని తహసీల్దార్ కార్యాలయం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ఎంపిడిఓ కార్యాలయం ప్రక్కన నిర్మించిన తహశీల్దార్ కార్యాలయం భవన నిర్మాణ పనులు గత ఆరు సంవత్సరాల అనంతరం ఎట్టకేలకు పూర్తి అయ్యాయి. కానీ ప్రారంభానికి నోచుకోవడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు. 2017 ఆగస్టులో రూ.40 లక్షల వ్యయంతో నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి అధికారులు శ్రీకారం చుట్టారు. పనులు దక్కించుకున్న గుత్తేదారు నిర్మాణ పనులు నత్తనడకన సాగించడం,ఇందుకు తోడుగా బిల్లులు సకాలంలో చెల్లింపులు ఆలస్యం కావడంతో స్లాబ్ వరకు చేరి పనులు నిలిచిపోయాయి.అనంతరం రూ.35 లక్షతో మరో గుత్తేదారుకు నిర్మాణ పనులు అప్పగించారు. సదరు పనులు దక్కించుకున్న గుత్తేదారు పనులు పూర్తిచేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.



శిథిలావస్థలో పాత భవనం..

ప్రస్తుతం కొనసాగుతున్న పాత భవనం శిథిలావస్థకు చేరింది. 1993 సవత్సరంలో తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయాన్ని మావోయిస్టులు పేల్చివేయడంతో భద్రత దష్ట్యా కార్యాలయాలను మంథనికి తరలించారు.దశాబ్దకాలంగా మంతనిలో కొనసాగిన కార్యాలయాలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మండల కేంద్రమైన తాడిచెర్లలో కొనసాగించాలనే ఉద్దేశ్యంతో 2014 ఆగస్టులో పాత భవనంలోకి తరలించారు.ప్రస్తుతం కొనసాగుతున్న కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరింది.తేలికపాటి వర్షం కురిసిన రికార్డులు తడిసిపోయే ప్రమాదం ఉంది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నూతన భవనంలోకి కార్యాలయాన్ని తరలించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఆదమరిస్తే అంతే... !

వాహనదారులకు తప్పని తిప్పలు పట్టించుకోని అధికారులు ప్రజా ప్రతినిధులు



నవతెలంగాణ -తాడ్వాయి

నిత్యం ఎంతో రద్దీగా కనిపించే రోడ్లు ప్రధాన రహదారులు ఇప్పుడు గుంతల మయం తో, మోరీల వద్ద, బ్రిడ్జిల వద్ద రోడ్డు సైడ్ కొట్టుకొని పోయి, ఏ రోడ్డు పైన ఎం ఉందో ఊహించలేని పరిస్థితులు ఏర్పడ్డాయి, వాటికి తోడుగా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్న ఆర్ అండ్ బి అధికారుల పనితీరు తోడుకావడంతో వాహనదారులు పట్టపగలే చుక్కలు చూస్తున్నారు. వివరాల్లోకి వెళితే నిత్యం ఎంతో జనంతో రద్దీగా ఉండే బీరెల్లి బయ్యారం ప్రధాన మార్గమైన తాడ్వాయి, కాటాపూర్, బీరెల్లి రహదారి నుండి బయ్యారంకు వెళ్ళు మార్గం అయిన తాడ్వాయి నుంచి కాటాపూర్ మధ్యలో గుట్టమూల మలుపుల వద్ద, నర్సాపూర్ ఎస్సీ కాలనీ వద్ద, అంకంపల్లి మూలమలుపుల వద్ద, కామారం కుంట దగ్గర వెళ్లే రోడ్డు మార్గం పూర్తిగా శిథిలావస్థకు గురైంది. నర్సాపురం ఎస్సీ కాలనీ మోరి, అంకంపల్లి మూలమలుపు ల వద్ద ప్రధాన రహదారి సైడ్ కు మొత్తం రోడ్డు క్షీణించిపోయి పూర్తిగా ప్రమాదకరంగా మారింది. తాడ్వాయి- కాటాపూర్ మధ్య లో గుట్ట మూల వద్ద ఆర్ అండ్ బి రోడ్డు కొట్టుకొని పోవడంతో నిత్యం బీరెల్లి, బయ్యారం, మణుగూర్, భద్రాచలం, ఖమ్మం, గుండాల, ఆలపల్లి కు వెళ్లే ప్రజలు వాహనదారులు తీవ్రమైన ఇబ్బందికి గురి అవుతున్నారు. కనీసం పర్యవేక్షణ కూడా ఆర్ అండ్ బి అధికారులు తమ రోడ్డు వైపు కూడా చూడలేదని కేవలం అధికారులు ప్రభుత్వ జీతానికి తప్ప ప్రజా సమస్యలు పట్టించుకునే వారు కాదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాక ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన ప్రజలు రైతుల కు, వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని అయ్యా జిల్లా సరిహద్దు మండలాల ప్రజలు నాన్న ఇబ్బందులు పడుతున్నారని, అవసరాల నిమిత్తం వెళ్లే ప్రధాన రహదారి కావడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇకనైనా ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి శిథిలావస్థకు చేరిన బీరెల్లి బయ్యారం రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని స్థానికులు. వాహనదారులు కోరుతున్నారు.

ప్రభుత్వ సంక్షేమాన్ని ప్రజలకు వివరించండి : కుడుముల లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-మంగపేట

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకు తిరిగి ప్రజలకు వివరించాలని పార్టీ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని తిమ్మంపేట క్రాస్ లోని శ్రీసాయి విద్యానికేతన పాఠశాలలో ఎస్టీ, ఎస్సీ, బీసీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. ములుగు నియోజకవర్గంలో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్రంలోజరిగిన అభివద్ధి సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందుతున్నాయని, కార్యకర్తలు ఈ విషయాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుండేటి రాజు యాదవ్, చిట్టిమల్ల సమ్మయ్య, పోలిన హరిబాబు, నర్రా శ్రీధర్, కర్రీ శ్యాంబాబు, తోలేం నర్సింహారావు, మోదుగు బాబు, శానం నరేందర్, మలికంటి శంకర్, నిమ్మగడ్డ ప్రవీణ్, తిరుపతి, రాజమల్ల సుకుమార్, యగ్గడి అర్జున్, సోయం ఈశ్వర్, చిట్టిమల్ల బాలకష్ణ, మునిగాల సాంబు, తుక్కాని శ్రీనివాస్, ఊడుగుల శ్రీనివాస్ యాదవ్, రూప భద్రయ్య, పోదెం రాంబాబు, వెంకటమల్లు, నాగేంద్రబాబు, కుదురుపాక చిట్టిబాబు, కేక్కం జగదీష్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇసుక క్వారీలతో మండల కేంద్రానికి ముప్పు

జ్వాలా ట్రస్టు చైర్మన్ నరేష్

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రానికి కూతవేటు దూరంలోని దొంగలొర్రె, సీతమ్మ గండి ప్రాంతాల్లో ఇసుక క్వారీ ఏర్పాటుకు కాంట్రాక్టర్లు గోదావరి వరదముంపు నివారణకు ఏర్పాటు చేసిన కరకట్టను తొలగించి రోడ్డు వేస్తున్నారని దీంతో మండల కేంద్రం వర్షాకాలం ముంపుకు గురై కొట్టుకు నిపోయే ప్రమాదం ఉందని జ్వాలా యూత్, ట్రస్టు అధ్యక్షుడు కోడెల నరేష్ ఆరోపించారు. ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ 2015 గోదావరి పుష్కరాల సందర్భంగా మంగపేట పుష్కరఘాట్ లక్షలాది మంది పుణ్య స్నానాలు చేసి ప్రసిద్ధికెక్కిందన్నారు. అలాంటి గోదావరి నదిని నేడు ఇసుక క్వారీల కాటంరక్షులతో గోదావరికి కట్టిన కరకట్టను తొలగించి ఇసుక వ్యాపారానికి తెరలేపారని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి వరదల సమయంలో ఒడ్డు కోత వల్ల వందలాది ఎకరాల పంట భూములు గోదావరిలో కలిసిపోయి రైతులకు జీవనాధారం పోయి తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం నుండి కూడా ఎలాంటి నష్టపరిహారం అందక భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. కమలాపురం-మంగపేట ప్రధాన రహదారిలోని దొంగలఒర్రె, సీతమ్మగండి సమీపలో ఇసుక క్వారీ ఏర్పాటు చేసి ఇసుక తరలింపునకు రోడ్లు వేస్తూ కరకట్టను తవ్వి మట్టిని కూడా తరలించడం జరుగుతుందని వరదలు మండల కేంద్రం ముంపుకు గురయ్యే అవకాశాలున్నాయని నరేష్ ఆరోపించారు. ప్రభుత్వం, కలెక్టర్, స్థానిక రెవిన్యూ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని నరేష్ డిమాండ్ చేశారు.

తాడిచెట్టు పై నుండి పడిన గీతా కార్మికులకు తక్షణమే ఎక్స్ గ్రేషియా అందించాలి

కేజీకేఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పులి నర్సయ్య గౌడ్



నవతెలంగాణ -తాడ్వాయి

ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుంచి పడిన గీత కార్మికులను ఏజెన్సీ, నాన్ ఏజెన్సీ అని చూడకుండా తక్షణమే ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా, టాడి కార్పొరేషన్ సహాయం అందించాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పులి చిన్న నర్సయ్య గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని ఎలుబాక గ్రామంలో గత వారం రోజుల క్రితం తాడిచెట్టు నుంచి పడి అనారోగ్యానికి గురై మంచం పట్టిన మొక్క రాజు గౌడ్ కుటుంబాన్ని ఫోన్ ద్వారా పరామర్శించి, కాటాపురంలోని తాటి వనంలో గడ్డం శ్రీధర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ముఖ్య గీత కార్మిక సంఘం నాయకుల సమావేశంలో మాట్లాడారు. ఏజెన్సీలో సొసైటీలు రద్దై తాడి చెట్లు ఎక్కి జీవనం సాగిస్తున్న గీతా కార్మికుల బతుకులు దుర్భరంగా మారాయని, అడిచెట్టు పైనుంచి పడిన కుటుంబాలు అనాథలుగా మారుతున్నాయని వీరి కుటుంబాలను ఏజెన్సీలో తాటి చెట్టు పై పడిన గీతా కార్మికులను కూడా ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలోని నార్లాపూర్ గ్రామపంచాయతీ పరిధి ఎల్బాక గ్రామానికి చెందిన మొక్క రాజు గౌడ్ గీత కార్మికుడు వత్తితో భాగంగా ఈనెల 15 తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాద వాషత్తు కింద పడగా కాలు, చెయ్యి విరిగి మంచం పట్టాడని ఆవేదన చెందారు. వారి కుటుంబం పరిస్థితి ధీనస్థితిలో ఉందన్నారు. ప్రభుత్వం తక్షణమే ఆ కుటుంబానికి ఆంక్షలు, నిబంధనలు పక్కన పెట్టి 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేసియా అందించాలని అన్నారు. తక్షణమే గీత కార్మికుల కు సేఫ్టీ మోకులు, టూ వీలర్ వెహికల్స్ అందించాలని కోరారు. మునుగోడు ఎన్నికల ముందు గౌడ్ ల ఆత్మీయ సమ్మేళనం లో కేటీఆర్ ఇచ్చిన హామీలు ఇప్పటి కి అమలు చేయకపోవడం బాధాకరం అన్నారు. గీత కార్మికుల సమస్యలు పరిష్కారం చేయక పోతే ప్రగతి భవన్‌నీ ముట్టడిస్తామని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు తమ్మళ్ల సమ్మయ్య గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు పాలకుర్తి రవీందర్ గౌడ్, రంగు సత్యనారాయణ గౌడ్, వడ్లకొండ నరసయ్య, పులి రాజు, రంగు లాలయ్య, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పోలెబోయిన సజన



నవతెలంగాణ -తాడ్వాయి

కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా మహిళ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన పోలెబోయిన సజనను ములుగు ఎమ్మెల్యే సీతక్క నియమించారు. ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ కాంగ్రెస్ ఏర్పాటు చేసిన సమావేశానికి ఏఐసీసీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి అనసూయఏ సీతక్క హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పోలెబోయిన సజనను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసే ప్రతి ఒక్క కార్యకర్తకు తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందని,దానికి నిదర్శనం పోలేబోయిన సజనకు జిల్లా మహిళ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి లభించడమే ఉదాహరణ అని చెబుతూ, ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో పని చేస్తే ఉన్నత పదవులు తప్పక లభిస్తాయని తెలిపారు. నూతనంగా ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన పోలేబోయిన సజనకు అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన ములుగు జిల్లా మహిళ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోలెబోయిన సజన మాట్లాడుతూ ఒక క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పార్టీ అభ్యున్నతికి, పార్టీ ఆదేశాలకు అనుగుణంగా కృషి చేస్తానని, ప్రజా సమస్యల పై పోరాడుతానని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా మండలాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరికీ ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

వనదేవతలను దర్శించుకున్న ప్రముఖులు



నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతలను సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు మడె పూర్ణిమబిక్షపతి, వికారాబాద్ జిల్లా తాండూర్ ఎస్సీడీసీఎల్, డిఈ ఎట్టి వెంకన్న, ఎస్సీ ఎస్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి లు ఆదివారం వనదేవతలను దర్శించుకున్నారు. ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో పూజారులు ఘనంగా స్వాగతం పలికారు. వనదేవతలకు ఇష్టమైన పసుపు, కుంకుమ, చీరే, సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరైన దేవతలను దర్శించుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో పూజారులు సిద్దబోయిన సురేందర్, వసంతరావు, మునేందర్, లక్ష్మీనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బిజెపి ములుగు జిల్లా అసెంబ్లీ కన్వీనర్ బలరాం



నవతెలంగాణ - ములుగు

ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి , అర్హులకు అందేలా బీజేపీ కార్యకర్తలు ప్రత్యేక దష్టిసారించాలని పార్టీ ములుగు జిల్లా అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం పేర్కొన్నారు. ఆదివారం మండలం లోని భావుసింగ్‌పల్లి గ్రామంలో బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ సమావేశాన్ని మండల అధ్యక్షుడు భూక్య జవహర్‌లాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భం గా బలరాం, జవహర్ లాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలను ఓటు అడిగే హక్కు ఒక్క బీజేపీకే ఉందన్నారు. మోదీ హయాంలో జరిగిన అభివద్ధిని, సంక్షేమ పథకాల తీరును ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో ప్రజలకు వివరించాలన్నారు. క్షేత్రస్థాయిలో బిజెపి దూసుకుపోతుందని, రాబోయే ఎన్నికల్లో ములుగు గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. దీనికోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేస్తూ అభివద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందేలా చూడాలని కోరారు. సమావేశంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కష్టాకర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సంతోష్ ,సీనియర్ నాయకులు యాదగిరి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆకుతోట సంతోష్, బానోత్ రాజేష్, పోతర వేని కొమురయ్య, అజ్మీరా నవీన్, వంశీనాథ్ ,షైన్ నరసింహులు, బానోతు రజిత, బండి రాజేందర్, ఊరుకొండ రవీందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



రమణీయం రామప్ప శిల్పాకళా సంపద

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్, ఆర్అండ్బీ డిఈ గౌస్ మహ్మద్

నవతెలంగాణ - ములుగు

ప్రపంచంలోనే అబ్బురపరిచే చారిత్రాత్మక కట్టడం రామప్పని, ఇక్కడి శిల్పకళా సంపద మనోహరమని ములుగు,భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్, పరకాల ఆర్అండ్బీ డిఈ గౌస్ మహ్మద్ అన్నారు.ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప దేవాలయాన్ని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా తన సోదరుడు పరకాల ఆర్అండ్బీ డిఈ గౌస్ మహ్మద్, కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం సందర్శించారు.ముందుగా వారిని ఆలయ సిబ్బంది సన్మానించారు, తర్వాత గైడ్ విజయ్ వారికి రామప్ప విశిష్టతను వివరించారు.అనంతరం సబ్ రిజిస్ట్రార్ తస్లీమా, డిఈ గౌస్ మాట్లాడుతూ శిల్పకళా నైపుణ్యాని భావితరాలకు అందించే రామప్ప దేవాలయ ఎంతో గొప్పదని, ప్రపంచంలో ఎక్కడలేని విధంగా దేవాలయానికి రామప్ప అని శిల్పి పేరు పెట్టడం ఈ ఆలయ విశిష్టతకు నిదర్శనమని తస్లీమా, గౌస్ అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి రామప్ప సరస్సులో బోటింగ్ చేస్తూ సరదాగా గడిపారు.



పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

కాటాపూర్ ఇన్‌చార్జి బండారు చంద్రయ్య

నవతెలంగాణ -తాడ్వాయి

బిఆర్ఎస్ బలోపేతానికి కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కషి చేయాలని కాటాపూర్ ఇన్చార్జి, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు బండారు చంద్రయ్య అన్నారు. ఆదివారం స్థానిక సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ ఉప సర్పంచ్ మేడిశెట్టి పుష్ప, గ్రామ కమిటీ అధ్యక్షుడు రంగు సత్యనారాయణ ల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ ఈ నెల 25న జండా పండుగను విజయవంతం చేసి, అదే రోజు ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న ప్రతినిధుల సభను కూడా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యకర్తలు సైనికుల పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షులు దిడ్డి మోహన్ రావు, ముంద్రాతి రాజశ్రీ, నాయకులు ఇంద్రసేనారెడ్డి, దిలావర్ ఖాన్, సాజిద్ ఖాన్, సయ్యద్ హుస్సేన్, యాకూబ్ పాషా, మైపతి లక్ష్మయ్య పుల్లూరి రాజు, అనిల్, వెంకటేష్, బందెల వెంకటేశ్వర్లు, సయ్యద్ అన్వర్, గడ్డం సురేష్, కొంకతి సత్యం, ఆసిఫ్, కాయితి శ్రీను, రాంబాబు, ముంద్రాతి శ్రీను, నాగేష్, బందెల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులుగా చిప్ప అశోక్



నవతెలంగాణ-ములుగు

తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎటునాగారంకు చెందిన చిప్ప అశోక్ ను నియమించి నియామక పత్రాన్ని రాష్ట్ర కమిటీ అందించారు. పద్మశాలి భవన్ నారాయణగూడ హైదరాబాద్ లో ఆదివారం జరిగిన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ప్రమాణ స్వీకారం మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగినది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ రావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎల్ రమణ ఎమ్మెల్సీ, గుండు సుధారాణి వరంగల్ మేయర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ములుగు జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిప్ప అశోక్ ను తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులుగా నియమించారు. రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామార్తపు మురళి చేతుల మీదుగా చిప్ప అశోక్ తెలంగాణ రాష్ట్ర ప్రాంతా ఉపాధ్యక్షుడిగా నియమాక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా చిప్ప అశోక్ మాట్లాడుతూ బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు, పద్మశాలి కులబంధువులందరికీ ధన్యవాదాలు తెలిపారు. పద్మశాలీల ఐక్యతకు మరింత బలాన్ని ఇచ్చే విధంగా అన్ని విధాలుగా తోడ్పడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వన్నాల శ్రీరాములు, మాజీ ఎమ్మెల్యే, అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందకట్ల స్వామి, కందగట్ల శ్రీనివాస్, అన్ని జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు, ములుగు జిల్లా పద్మశాలి సంఘం కోశాధికారి చుంచు రమేష్, తెలంగాణ ప్రాంత రాష్ట్ర విభాగం కమిటీ మెంబర్ కందగట్ల శ్రీనివాస్, పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

విరిగిన 11 కెవి స్తంభం

ఇలేకల ధ్వంసం.. తప్పిన ప్రమాదం

నవతెలంగాణ- ములుగు

రాయిని గూడెం గ్రామం లోని తవిటి నారాయణ, కన్నయ్య ఇల్లు శనివారం రాత్రి 2 గంటలకు గాలి దుమారం తో 11కెవి స్తంభం మధ్యలకు కూలి ఇల్లు మీద ఒక్క సారిగా కూలింది. వెంటనే కరంట్ పోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని, ఇల్లు ధ్వంసం అయిందని గిరిజన సంఘం మండల అధ్యక్షులు మంకిడి కృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన ధ్వంసం అయిన తవిటి నారాయణ, కన్నయ్య ఇండ్లను సందర్శించారు. మంకిడి కష్ణ మాట్లాడుతూ అధికారులు వెంటనే బాధిత ఆకుటుంబాన్ని ఆదు కోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. డబుల్ బెడ్‌రూమ్‌లు మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు.

'ముస్లింలపై కేంద్ర ఆటవిక చర్యలు ఖండి స్తున్నాం'

నవతెలంగాణ - ములుగు

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వంపై ముస్లింలపై జరుగుతున్న ఆటవిక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తులందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మైపతి అరుణకుమార్, సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు యాసబోయిన సాంబయ్య యాదవ్ తెలిపారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో సామాజిక ముదిరాజ్ న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు శానబోయిన వెంకట మల్లయ్య అధ్యక్షతన ఆదివారం సామాజిక న్యాయ వేదిక అత్యవసర సమావేశం నిర్వహించారు.ఐ ముఖ్య అతిధులుగా వారు హాజరై మాట్లాడుతూ దేశం లో కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ పోకడల వలన రోజు రోజుకు ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడిందని, ఇదే విధానం కనుక కొనసాగితే అణగారిన కులాలు బడుగు బలహీనవర్గాల ప్రజలకు దళిత బహుజన ముస్లిం మైనార్టీ ఆదివాసి గిరిజనులకు దేశం లో భవిషత్ ప్రమాధకరంగ ఉంటుందని అన్నారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో కేంద్రం ఒంటి ఎద్దు పోకడలతో ముస్లిం ల పై ఆటవిక చర్యలు చేస్తూ కాల్చి చంపుతున్నరని అన్నారు. రౌడీలకు ప్రభుత్వమే ఆశ్రయం కల్పించి ముస్లిం ల పై దాడులు చేయటం ప్రజాస్వామ్య భద్రతకు ముప్పు అని అన్నారు. మహారాష్ట్ర లో ముస్లింల రిజర్వేషన్ 4శాతం రద్దు చేసి జాట్‌లు మరాఠీలకు రిజర్వేషన్‌లను పెంచటం ముస్లింలపే అనిచివేయటం అన్నారు. నేటికీ దళిత బహుజనుల బతుకులు దిన దిన గండంగా మారినాయన్నారు. న్యాయ వ్యవస్థ రాజకీయ కబంధ హస్తాల్లో చేరి పేద లకు న్యాయం అందని ద్రాక్షగా మారింది అన్నారు. ఈ సమావేశం లో ముదిరాజ్ సంఘం జిల్లా కార్యదర్శి కొంతం రాజన్న ముదిరాజ్, బోంతల శ్రీనివాస్ యాదవ్, బొంతల శ్రీకాంత్ యాదవ్, చిర్ర శోబన్ గౌడ్, ఎండీ రబ్బానీ ఎండి చోటేమియ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పరామర్శ

నవతెలంగాణ- ములుగు

ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాకి పురుషోత్తం బావమరిది ఓరుగంటి శ్రీనివాస్ కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్ మండల నాయకులతో కలిసి మృతుని చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ్ రామ్ నాయక్, యువజన విభాగం ములుగు నియోజకవర్గ ఇంచార్జి కోగిల మహేష్,యువజన విభాగం ములుగు మండల అధ్యక్షులు బైకాని సాగర్, పత్తిపల్లీ ఎంపిటిసి నునావత్ మహేష్,మండల ప్రధాన కార్యదర్శి భూక్య మురళి,ఓరుగంటి మొగిలి,కనకం లింగమూర్తి,ఓరుగంటి బిక్షపతి, భ్కోతి కార్తిక్,యువజన నాయకులు పాల్గొన్నారు.